

వాన.. వరద

జిల్లావ్యాప్తంగా భారీ వర్షం.. నీటమునిగిన పంటపొలాలు

చల్లపల్లిలో అత్యధికంగా 17.7 సెంటీమీటర్ల వర్షపాతం

కోడూరు మండలం చిన్నగూడుమోటులో మునిగిపోయిన పంట పొలాన్ని చూసి ఆవేదన చెందుతున్న రైతు

- అల్పపీడన ప్రభావంతో మరో రెండు రోజులు భారీ వర్షాలు
- ప్రకాశం బ్యారేజీకి పోటెత్తిన కృష్ణమ్మ.. భారీగా వరద నీరు
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, బుడమేరు ఉధృతం
- తీరప్రాంతాల్లోకి చేరుతున్న వరద.. యంత్రాంగం అప్రమత్తం
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్.. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ
- ముంపు ప్రాంతాల్లో స్కూళ్లకు సెలవు ఇవ్వాలని ఆదేశాలు



శ్రీకాకుళం రేవు వద్ద వరద హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు



నందమూరు వద్ద ఆటోపై విరిగిపడిన తాటిచెట్టు

ఓవైపు జోరువాన.. మరోవైపు హోరున వరద.. కృష్ణానది క్రమక్రమంగా ఉగ్రరూపాన్ని దాల్చుతోంది. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలు, నాగార్జున సాగర్, పులిచింతల, వాగులు, వంకల నుంచి వస్తున్న వరద నీరు ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుతోంది. బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. తీరప్రాంత గ్రామాలను ఖాళీ చేయించడంతో పాటు పునరావాస కేంద్రాలు సిద్ధం చేసేలా మార్గదర్శకాలు సూచించారు. మరోవైపు బుధవారం సాయంత్రం నుంచి జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో వర్షం కురుస్తూనే ఉండటంతో జనజీవనం స్తంభించింది.

కాసరనేని వారి పాలెంలో నీటమునిగిన శివాలయం



ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : అల్పపీడనం ప్రభావంతో జిల్లావ్యాప్తంగా బుధవారం కుండపోత వర్షం కురిసింది. మంగళవారం రాత్రి ఓ మోస్తరుగా ప్రారంభమై అర్ధరాత్రికి వేగం పుంజుకుంది. బుధవారం ఉదయం 8.30 గంటల వరకు చల్లపల్లిలో అత్యధికంగా 17.7 సెంటీమీటర్లు, కృత్తివెన్నులో అత్యల్పంగా 16.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, జిల్లా సగటు 84.3 మిల్లీమీటర్లుగా ఉంది. బుధవారం సాయంత్రం నుంచి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. కాగా, అల్పపీడనం మరింతగా బలపడి రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

నీటమునిగిన వరి

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 4.02 లక్షల ఎకరాల్లో వరినాట్లు వేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,81,803 ఎకరాల్లో పూర్తయ్యాయి. ముందస్తుగా నాట్లు పూర్తి చేసిన పొలాల్లో వరిపైరు పిలకలు తొడిగే దశలో ఉన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో వరినాట్లు పూర్తిచేసి పదిరోజులైంది. ఇటీవల నాట్లు పూర్తిచేసిన పొలాల్లో పైరు బతికి నిలదొక్కుకునే దశలో ఉంది. ఒక్కసారిగా మిగతా 6లో..

యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి : ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలిశర్మ

కృష్ణానది పరివాహక ప్రాంతాల నుంచి ప్రకాశం బ్యారేజీకి వరద నీరు భారీగా వస్తుండటం వల్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలిశర్మ ఆదేశించారు. జిల్లా అధికారులతో బుధవారం ఆమె టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. బుధవారం రాత్రికి ప్రకాశం బ్యారేజీ నుంచి 5 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదిలే అవకాశం ఉన్న నేపథ్యంలో తీర ప్రాంత మండలాల్లోని 62 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. బుడమేరుకు 10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారని, సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆమె సూచించారు. లంక గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన బోట్లను సిద్ధం చేయాలని చెప్పారు. అవసరమైతే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో 08672-252572 నెంబరుతో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, అత్యవసర పరిస్థితులు ఏర్పడితే సమాచారం అందించాలన్నారు. దీంతో పాటు అధికారుల వాట్సాప్ గ్రూపుల్లో సమాచారం పంపుతూ ఉండాలన్నారు. కాగా, వరద పరిస్థితులపై హోంమంత్రి వంగలపూడి అనిత బుధవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో వరదలు, వర్షాలను ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలను ఇన్‌చార్జి కలెక్టర్ వివరించారు. కాగా, జి.కొండూరులోని పులివాగు, కుంటముక్కల వద్ద కొండవాగు, మైలవరం వద్ద మరో కొండవాగు, రెడ్డిగూడెం నుంచి కోతుల వాగుకు వరద పోటెత్తడంతో బుడమేరుకు భారీగా వరద వచ్చి చేరుతోంది.

ప్రకాశం బ్యారేజీ వద్ద ప్రమాద హెచ్చరిక

మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



- పులిచింతల నుంచి భారీగా వస్తున్న వరద
- ఇన్‌ఫ్లో 2.96 లక్షలు, అవుట్‌ఫ్లో 3.97 లక్షల క్యూసెక్కులు
- 5 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద చేరుతోంది. ఇప్పటి వరకు లక్ష క్యూసెక్కుల వరకు వచ్చిన ఇన్‌ఫ్లో బుధవారం ఒక్కసారిగా పెరిగింది. తెలంగాణాలో కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న నీటితో జలాశయాలు నిండుకుండలా మారాయి. బ్యారేజీకి ఎగువ నుంచి 2లక్షల96వేల177 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. 70 గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తి 3లక్షల97వేల250 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. అవుట్‌ఫ్లో 3లక్షల క్యూసెక్కులు దాటడంతో బ్యారేజీ వద్ద ఒకటో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బ్యారేజీకి అనుబంధంగా ఉన్న కాల్వల్లో నీటి ఉధృతి పెరిగింది. పులిచింతల మిగతా 6లో..

ఉధృతంగా వాగులు వంకలు 6

హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత 6



ఈదురు గాలులకు నేలవాలిన అరటి 6

నీటమునిగిన గుడివాడ బస్టాండ్ 8

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవెల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC,ఠానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

AUCTION DATE :22.08.2025,SHRIRAM FINANCE LTD,DNO.25/300, SBI BAZAR BRANCH UPSTAIRS, KENNEDY ROAD, BUTTAIPET, MACHILIPATNAM - 521 001, KRISHNA DISTRICT,

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
GNVRMPJ2502110001	SAMBASIVARAO PALAPARTHI	GNVRMPJ2502210002	TAAE AMAL KIRAN
GNVRMPJ2502140002	KALYANI GOTTUMUKKALA	GNVRMPJ2502250001	GOLLA SUSHMA
GNVRMPJ2502140001	KALYANI GOTTUMUKKALA	AVNGDPJ2502220003	KADAVAKOLLU VENKANNA BABU
GNVRMPJ2502170001	KALYANI GOTTUMUKKALA	CHLPIPJ2502280002	MOTUPALLI MERIMMA

వేలం సమయం: 11.00 AM ,మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ జె.రత్నకుమార్ ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 13.08.2025
స్థలం: విజయవాడ

అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

నిండు నిర్లక్ష్యం

కార్పొరేషన్ అధికారుల అలక్ష్యానికి ముగ్గురు మృతి

- కొత్తపేటలో ఇద్దరు.. గుణదలలో మరొకరు
- వర్షపు నీటిలో కనిపించని మ్యాన్‌హోళ్లు, డ్రెయిన్లు
- కొత్తపేట మ్యాన్‌హోల్‌లో పడి టీడీపీ నేత..
- వర్షపునీటిలో ఉన్న డ్రెయిన్‌లో పడి మరొకరు..
- గుణదలలో రోడ్డుపై నేలకొరిగిన చెట్టును ఢీకొని..
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



మధుసూదన్‌రావు పడిన కొత్తపేటలోని మ్యాన్‌హోల్ ఇదే

విజయవాడ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం ముగ్గురి ప్రాణాలను బలితీసుకుంది. నగరంలోని మ్యాన్‌హోల్‌లో పడి ఒకరు, డ్రెయిన్ వెంబడి నీటిలో పడి మరొకరు మృతిచెందగా, భారీగాలులకు రోడ్లపై పడిన చెట్లను సకాలంలో తొలగించక చీకట్లో చెట్టును ఢీకొని ఇంకొకరు మృతిచెందారు. - వన్‌టౌన్/గుణదల



మహేశ్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు



మృతుడు మధు సూదన్‌రావు (ఫైల్)

మ్యాన్‌హోల్‌లో మునిగిపోయి..

కొత్తపేట గులాం మొహిద్దీన్ వీధి రోడ్డులో అభివృద్ధి పనులు జరుగుతున్న మ్యాన్‌హోల్‌లో పడి టీడీపీ 53వ డివిజన్ అధ్యక్షుడు, మెడికల్ వ్యాపారి తిరువాయిపాటి మధుసూదన్‌రావు (52) మృతిచెందారు. ఆయనకు మిగతా 6లో..



షేక్ ముర్తాజ్ (ఫైల్)

అంబరాన్నంటిన సంబరం



'అన్నదాత సుఖీభవ' పథకం కృతజ్ఞత ర్యాలీ, రైతు సంబర సభ బుధవారం ఘనంగా జరిగింది. మచిలీపట్నంలోని ఎస్ఎన్‌గొల్లపాలెం నుంచి మార్కెట్‌యార్డు వరకు 250 ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్‌లో ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. 8



అధికారులపై ఆగ్రహం

వాడివేడిగా డీఆర్సీ సమావేశం

- అధికారుల పనితీరుపై భగ్గుమన్న ప్రజాప్రతినిధులు
- పనితీరు మార్చుకోవాలని ఘాటుగా హెచ్చరికలు
- ప్రజాభివృద్ధి కోసం మెరుగైన పనితీరు కనబర్చండి
- జిల్లా అధికారులకు ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ దిశానిర్దేశం



డీఆర్సీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్. చిత్రంలో ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీశ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బొండా ఉమా, యార్లగడ్డ వెంకట్రావు, శ్రీరాం తాతయ్య, తంగిరాల సౌమ్య

విజయవాడ సిటీ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : 'అధికారుల పనితీరు ఏమాత్రం బాలేదు. విజయవాడ నగరంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. దీనికి సంబంధించి డీపీఆర్ తయారు చేయాలని సూచించినా ఇప్పటి వరకు ఆ పని చేయలేకపోయారు. గ్రామాల్లో తాగునీటి సమస్య వేధిస్తోంది. రోడ్ల అభివృద్ధి, మరమ్మతులకు మంజూరైన నిధులు ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంతో వెనక్కి వెళ్లిపోతున్నాయి. పీఎం సూర్యఘర్ పథకానికి విద్యుత్ శాఖ మిగతా 6లో..

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in, ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) M/s. సావిత్రి అక్వాకల్చర్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నం 10-14-ఎఫ్3, 2వ లేన్, రాజేంద్రనగర్, గుడివాడ, కృష్ణా- 521301, నం.2, శ్రీ కనుమూరి శివ రామరాజు, తండ్రి కనుమూరి సూర్యనారాయణ రాజు, నం. 7/158, మెయిన్ రోడ్, బాపులపాడు కృష్ణా జిల్లా - 521105, నం. 3) శ్రీ కనుమూరి సూర్యనారాయణ రాజు, తండ్రి శ్రీ కనుమూరి వెంకట సూర్యనారాయణ రాజు, నం. 7-158, విజయవాడ రోడ్, బాపులపాడు గ్రామం, కృష్ణా జిల్లా - 521106, నుండి 02-05-2025 నుండి ఛార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయితో కలిపి 01-05-2025 నాటికి రూ.4,39,77,628/- (రూపాయలు నాలుగు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల ఇరవై ఎనిమిది మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూల్-ఎ: (శ్రీ కనుమూరి శివరామరాజు, తండ్రి కనుమూరి సూర్యనారాయణ రాజుకి చెందిన ఆస్తి)

ఐటం నం.1: కనుమోలు ఎస్ఆర్ఒ., బాపులపాడు మండలం, కనుమోలు రెవెన్యూ, పెరికీడు గ్రామ పంచాయతీ వద్ద డి.నం.2-46 సమీపాన, 719.04 చ.మీ. అనగా 844.00 చ.గ.లు విస్తీర్ణం అందులోని 6001.00చ.గ.లు, ఎ.1.24 సెంట్లు మొత్తం విస్తీర్ణం లోని ఎ.0.74 సెంట్ల విస్తీర్ణం లో ఆర్ఎస్ నం. 504/3 లోని మరియు ఎ.0.50 సెంట్ల విస్తీర్ణం టీని ఆర్ ఎస్ నం.504/1సి సబ్ డివిజన్ ఆర్ఎస్ నం.504/1 వద్ద గల భవిష్యత్తులో దానిపై నిర్మాణాలు మరియు ప్రస్తుత స్థలం 844.00చ.గ.లు లేదా 719.04 చ.మీ. విస్తీర్ణ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: కనుమూరి ప్రసాద్‌కు చెందిన స్థలం 173-9ఎఫ్‌టి., దక్షిణం: దరఖాస్తుదారుని స్థలం45-3ఎఫ్‌టి, పశ్చిమం: కనుమూరి భాస్కర రాజుకు చెందిన స్థలం 162-0ఎఫ్‌టి,ఉత్తరం: NH16 బైపాస్ రోడ్ 45-3ఎఫ్‌టి.

ఐటం నం.2: కనుమోలు ఎస్ఆర్ఒ., బాపులపాడు మండలం, కనుమోలు రెవెన్యూ, పెరికీడు గ్రామ పంచాయతీ వద్ద డి.నం.2-46 సమీపాన, 504/4 మరియు 504/5 వద్ద గల భవిష్యత్తులో దానిపై నిర్మాణాలు, ప్రస్తుత స్థలం 124 చ.గ.లు లేదా 103.67 చ.మీ. గల భూమి ఆస్తి విస్తీర్ణం యావత్తు. సరిహద్దులు: తూర్పు: కనుమూరి ప్రసాద్‌కు చెందిన స్థలం 17-0ఎఫ్‌టి., దక్షిణం: 33 అ. వెడల్పు పంచాయతీ రోడ్, స్థలం45-3ఎఫ్‌టి, పశ్చిమం: కనుమూరి భాస్కర రాజుకు చెందిన స్థలం 32-0ఎఫ్‌టి,ఉత్తరం: దరఖాస్తుదారుని స్థలం 45-3ఎఫ్‌టి. అన్ని అనుభోగ హక్కులతో స్థలం ఐటం నం.1 మరియు 2 ప్రస్తుత మొత్తం విస్తీర్ణం : 968.00 చ.గ.లు.

రిజర్వు ధర: రూ. 1,25,00,000/-
(రూపాయలు ఒక కోటి ఇరవై ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూల్-బి:
(శ్రీ కనుమూరి సూర్యనారాయణ రాజు, తండ్రి కనుమూరి వెంకట సూర్యనారాయణ రాజుకి చెందిన ఆస్తి)

కనుమోలు ఎస్ఆర్ఒ., బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామం & గ్రామ పంచాయతీ, విజయవాడ రోడ్ వద్ద అసెస్‌మెంట్ నం.2211, డోర్ నం.12-11తో ఆర్.ఎస్.నం.134/2 మరియు 134/3 వద్ద గల భవిష్యత్తులో దానిపై నిర్మాణాలు మరియు ప్రస్తుత స్థలం 242.00 చ.గ.లు విస్తీర్ణ భవనాలు మరియు భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: గొల్లపల్లి ధనలక్ష్మికి చెందిన ఆస్తి. 62 లింకులు, దక్షిణం :విజయవాడ నుండి ఏలూరు రోడ్ 78 లింకులు. పశ్చిమం: అల్ల దేవేంద్రరావ్‌కు చెందిన ఆస్తి 66 లింకులు. ఉత్తరం : కనుమూరి సీతారామ రంగరాజుకు చెందిన ఆస్తి. 81 లింకులు.

రిజర్వు ధర: రూ. 2,00,00,000/-
(రూపాయలు రెండు కోట్లు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
08-09-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుడివాడ శాఖ, డి.నం.11/218, 1వ అంతస్తు, నేని ప్లాజా, ఏలూరు రోడ్, గుడివాడ, కృష్ణా-521301, టెలిఫోన్ నెం.08674-243571, సెల్ నం.లు 9394212125, 8925876329

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుడివాడ శాఖ, డి.నం.11/218, 1వ అంతస్తు, నేని ప్లాజా, ఏలూరు రోడ్, గుడివాడ, కృష్ణా-521301 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10% బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో మ. 12.00 గం.కు లేదా ఆ లోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నెం.08674-243571, సెల్ నం.లు 9394212125, 8925876329లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం: కుంబకోణం, తేది: 12.08.2025

అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

వినూత్న ఆవిష్కరణల దిశగా ఆలోచనలు

- టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీ సత్యనారాయణమూర్తి
- గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు వల్లూరుపల్లి అవార్డుల ప్రదానం

8

గన్నవరంలో మరో ఐటీ కంపెనీ

- బాన్‌బ్లాక్ టెక్నాలజీ కంపెనీ ప్రారంభం
- మేథ టవర్ ఒకటో అంతస్తులో ఏర్పాటు


జి.కొండూరు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న పులివాగు


ముక్త్యాల వద్ద పరవళ్లు తొక్కుతున్న కృష్ణానది


ఇబ్రహీంపట్నం పవిత్రసంగమం వద్ద వరద పరిస్థితిని సమీక్షిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

ఉధృతంగా.. వాగులు.. వంకలు!

- మునేరు కట్టలేరు, వైరా, పాలేరులకు భారీగా వరద
- నిండుకుండలా పులిచింతల, కృష్ణానది
- నందిగామ కూడలి కాజ్‌వేకు వరద ముప్పు
- వీరులపాడు మండలం పల్లెంపల్లి-కూడలిలో రాకపోకలు బంద్
- ముక్త్యాల వద్ద కృష్ణమ్మ పరవళ్లు
- జూపూడి వద్ద ఎన్‌హెచ్-65పైకి వరద నీరు
- కదులుతున్న వాగులు - బుడమేరుకు 6వేల క్యూసెక్కుల వరద నీరు
- చినలంక, పెద్దలంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

కంచికచర్ల/ఇబ్రహీంపట్నం/జగ్గయ్యపేట రూరల్/వత్సవాయి ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): వైరాఏరు నందిగామ మండలం కూడలి కాజ్‌వేపై ఐదడుగుల ఎత్తున ప్రవహిస్తోంది. వీరులపాడు మండలం పల్లెంపల్లి-కూడలి మార్గంలో మంగళవారం నుంచి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం రాత్రి ఉధృతంగా వచ్చిన

రెండ్రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో పశ్చిమ ఎన్టీఆర్ జిల్లాలో బుధవారం మునేరు, కట్టలేరు, వైరా, పాలేరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కృష్ణానది పరవళ్లు తొక్కుతోంది. ఎగువ నుంచి 2.75 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. ఉపనదులు, వాగుల నుంచి మరో 20 వేల క్యూసెక్కులు నదిలో కలుస్తున్నాయి. వరద ఉధృతి పెరిగే ప్రమాదం ఉన్నందున తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

పాలేరు బుధవారం ఉదయం కొద్దిగా శాంతించినప్పటికీ ఎగువన భారీ వర్షాలు పడుతుండటంతో వరద నీరు పోటెత్తుతోంది. మునేరుకు ఖమ్మం జిల్లా నుంచి ఉదయం 10 వేల క్యూసెక్కుల వరద వచ్చింది. సాయంత్రానికి మరో వెయ్యి క్యూసెక్కుల వరద పెరిగింది. వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వర్షం ముంచెత్తుతుండటంతో మునేరుకు వరద పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. నందిగామ రెవెన్యూ డివిజన్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, అధికారులను అందుబాటులో ఉంచారు. నది, ఉపనదుల్లోకి దిగవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, పడవలు నడపవద్దని ఆర్డీవో కె.బాలకృష్ణ సూచించారు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

ముక్త్యాల వద్ద పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

పాలేరు నది నుంచి 13వేల క్యూసెక్కుల నీరు కృష్ణా నదిలో కలుస్తుండటం.. దీనికితోడు వాగులు, వంకల ద్వారా మరో 10వేల క్యూసెక్కుల నీరు అదనంగా చేరడంతో ముక్త్యాల వద్ద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. భారీ వర్షాలతో కృష్ణానదికి రానున్న రెండురోజుల్లో ఐదు లక్షల క్యూసెక్కులకు పోటెత్తనుంది. శ్రీశైలం, జూరాల, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుంచి వరద భారీగా వస్తుండటంతో పులిచింతల నిండు కుండను తలపిస్తోంది. పులిచింతల నుంచి 2.75 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నదీ పరివాహక గ్రామాల్లో రెడ్‌అలర్ట్ జారీ చేశారు. నదిలోకి ఎవరూ వెళ్లొద్దని సూచిస్తున్నారు. ముఖ్యంగా పడవలు కొట్టుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ఐదులక్షల క్యూసెక్కుల నీరువస్తే సంగమ గ్రామం రావిరాల ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. దీనిపై అధికారులు కసరత్తులు చేస్తున్నారు.

ఇబ్రహీంపట్నం, జి.కొండూరులలో భారీ వర్షం

అల్పపీడన ప్రభావంతో మంగళవారం రాత్రి నుంచి బుధవారం మొత్తం ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. ఇబ్రహీంపట్నం మండలంలో అత్యధికంగా బుధవారం ఉదయం వరకు 142.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.. దీంతో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. జూపూడి దగ్గర హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపైకి వరద నీరు భారీగా చేరుకోవడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. మరో పక్క కృష్ణానదికి ఎగువ నుంచి వస్తున్న వరద కారణంగా చిన్నలంక, పెద్దలంకలలో ప్రజలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేశారు. ప్రస్తుతం కృష్ణానదిలో 2.5 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుందని 5లక్షల వరకు ఎలాంటి ఇబ్బంది లేదని తహసీల్దార్ వెంకటేశ్వర్లు చెప్పారు. నదీ పరివాహక ప్రాంతాలను ఆయన బుధవారం పరిశీలించారు. కొండపల్లి మున్సిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు.

భారీ వర్షాలతో కదులుతున్న వాగులు

తెడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జీ.కొండూరులోని పులివాగుతో పాటు మైలవరం నియోజకవర్గంలోని పలు వాగులు కదిలాయి. దీంతో బుడమేరుకు స్వల్పంగా వరద వస్తోంది.బుధవారం రాత్రి, గురువారం కూడా వర్షం పడితే బుడమేరుకు వరద వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 15 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చినా బీడీసీ ద్వారా వరదను కృష్ణానదిలోకి మళ్లించే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

లింగాల కాజ్‌వే మునిగే ప్రమాదం

లింగాల కాజ్‌వే వద్ద ప్రమాదకరంగా మున్నేరు వరద ప్రవహిస్తోంది. లింగాల కాజ్‌వే 10 అడుగుల ఎత్తు ఉండగా.. ప్రస్తుతం నీటి మట్టం 8 అడుగుల దగ్గర ఉంది. వరద ఉధృతి మరింత పెరిగితే మాత్రం కాజ్‌వే వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఎన్టీఆర్, ఖమ్మం జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోతాయి. రెండు రాష్ట్రాల మధ్య తీవ్రమైన రవాణా సమస్యలు వచ్చే అవకాశం ఉంది.


తోట్లవల్లూరు కృష్ణానదీపాయలో పడవలపై లంక పొలాలకు వెళ్లి వస్తున్న రైతులు

కృష్ణా నదీపాయల్లో వరద..

తోట్లవల్లూరు : మండలంలోని కృష్ణానదీపాయల్లో బుధవారం వరద ఉధ్రుతి పెరిగింది. బ్యారేజ్ నుంచి విడుదల చేసిన వరద నీరు పాయల్లో ఉరకలేస్తోంది. గంటగంటకు వరద పెరగటంతో లంక గ్రామాల ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. గతేడాది భారీ వరదలకు లంకల్లోని పంటలు మొత్తం దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో ఈ ఏడాది వరద ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు. 3.96 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం నదీపాయల్లో నడుస్తోందని తహసీల్థార్ ఎం.కుసుమకుమారి తెలిపారు. ఇది 5 లక్షలకు పెరిగే అవకాశం ఉందని, దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తున్నట్టు చెప్పారు. లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


బాడవలో చెరువును తలపిస్తున్న వరి పొలాలు

నీటమునిగిన వరి పొలాలు

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు మండలంలో మంగళవారం రాత్రి కుండపోత వాన కురిసింది. ఏకధాటిగా 74.6 మి.మి వర్షం కురిసింది. బుధవారం నీట మునిగిన వరి పొలాలను చూసి రైతులు ఆందోళన చెందారు. తోట్లవల్లూరు-ఉయ్యూరు రోడ్డువెంట బాడవ పొలాల్లో సుమారు 100 ఎకరాల్లో వరి పూర్తిగా నీట మునిగింది. ఏనుగులకోడు డ్రెయిన్‌లోకి మురుగు దిగుతోంది. తోట్లవల్లూరు చిల్లడొంక వెంట వరిపొలాలు నీట మునిగాయి. వల్లూరుపాలెం, రొయ్యూరు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లో వరి పొలాల్లో మోకాలిలోతు మురుగు చేరింది. గ్రామాల్లో పెద్ద ఎత్తున మురుగు చేరింది.

పశువుల పాకపై పిడుగు.. గేదెలు మృతి



పమిడిముక్కల : ఐనంపూడిలో మంగళవారం రాత్రి కొల్లి శ్రీనివాసరావుకు చెందిన పశువుల చావిడిపై పిడుగుపడి రెండుగేదెలు, గేదదూడ, గిత్తదూడ కాలిపోయి మృతి చెందాయి. అర్థరాత్రి సమయంలో పశువుల చావిడిపై పిడుగు పడటంతో మంటలు చెలరేగి అందులో ఉన్న రెండుగేదెలు, దూడ, గిత్తదూడ చావిడి పూర్తిగా కాలిపోగా మరో ఎద్దుకు గాయాలయ్యాయి. మంటలు ఎగసిపడటంతో చావిడిలో ఉన్నవాటిని బయటకు తీసుకురాలేకపోయామని యజమాని బోరున విలపించాడు. మూడు లక్షల రూపాయలకు పైగా నష్టం వాటిల్లిఉంటుందని పసుసంవర్థక శాఖ అధికారులు అంచనా వేశారు.

యువకుడిని రక్షించిన అధికారులు



పెనుగంచిప్రోలు : శనగపాడు గ్రామానికి చెందిన ఎక్కిరాల రాజు స్నానం కోసం గ్రామానికి అనుకొని ఉన్న మునేటిలోకి దిగాడు. నీటి ప్రవాహం పెరగడంతో ఒడ్డుకు చేరుకోలేకపోవడంతో స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. తక్షణం తహసీల్దార్ శాంతిలక్ష్మి ఆధ్వర్యంలో ఎస్.ఐ ఎంఎస్‌కె అర్జున సిబ్బందితో హుటాహుటిన మునేటిలో చిక్కుకున్న రాజును క్షేమంగా ఒడ్డుకు చేర్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎగువ నుంచి మునేటికి వరద నీరు వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత

కోడూరు: అల్పపీడనం కారణంగా సముద్రపు అలలు ఎగసిపడటంతో వాతావరణ శాఖ వారి సూచనలు అనుసరించి హంసలదీవి గేట్లు మూసివేస్తున్నట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగమణి తెలిపారు. బుధవారం నుంచి 3 రోజులపాటు పాలకాయితిప్ప వద్ద అటవీశాఖ వారి ఆవరణలో ఉన్న హంసలదీవి బీచ్ గేటును మూసివేశామన్నారు. పర్యాటకులు గమనించి బీచ్ వద్దకు రావద్దని తెలిపారు.

నిండు నిర్లక్ష్యం

(5వ పేజీ తరువాయి)

భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. తిరుమల మెడికల్ ఏజెన్సీ పేరుతో మెడికల్ వ్యాపారం చేస్తున్నారు. 20 ఏళ్ల కిందట టీడీపీలో చేరి క్రియాశీలకంగా ఉంటున్నారు. దీంతో ఆయన్ను పార్టీ 53వ డివిజన్ కమిటీ సెక్రటరీగా నియమించారు. కాగా, 53వ డివిజన్ మాజీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు మరుపిళ్ల తిరుమలేశ్వరరావును నగరాల కార్పొరేషన్ ఛైర్మన్ పదవిలో నియమించారు. ఈ సందర్భంగా కొత్తపేట కోమల విలాస్ సెంటర్ దగ్గర రాత్రి 10.30 గంటల వరకు తిరమలేశ్వర రావుతో పాటు స్థానిక టీడీపీ నాయకులతో మధుసూదన్‌రావు ఆనందంగా గడిపారు. అనంతరం మోటార్ సైకిల్‌పై బయటకు వెళ్లారు. ఈ క్రమంలో భారీవర్షం కురవటంతో అర్థరాత్రి ఒంటిగంటకు రోడ్డంతా వర్షపునీరు చేరింది. దీంతో రాయల్ హోటల్ దగ్గర బండిని పార్క్ చేసి, అక్కడి నుంచి నడుచుకుంటూ ఇంటికి బయల్దేరారు. గులాం మొహిద్దీన్ రోడ్డులో మూడు మ్యాన్‌హోల్స్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రోడ్డు మీద భారీగా వర్షపు నీరు నిలిచిపోవటంతో నడుచుకుంటూ వెళ్తున్న మధుసూదన్‌రావు మధ్యలో ఉన్న మ్యాన్‌హోల్ వద్ద మట్టిదిబ్బపై అడుగు వేశారు. ఆ మట్టి పెళ్లలు విరిగిపడటంతో పాటు ఆయన కూడా జారి మ్యాన్‌హోల్‌లో పడిపోయారు. స్థానికులు బయటకు తీసి పక్కనే ఉన్న ఇంటిమెట్లపై కూర్చోబెట్టారు. కొద్దిసేపటికి ఆయన మామూలు స్థితికి వచ్చారు. ఆసుపత్రికి తీసుకెళ్లడానికి స్థానికులు ప్రయత్నించగా, వద్దని ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి ఆరోగ్యం బాగా లేదని కుటుంబ సభ్యులకు చెప్పటంతో వారు గవర్నర్‌పేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మధుసూదన్‌రావు చనిపోయాడని నిర్ధారించారు. ఊపిరితిత్తుల్లోకి ఎక్కువగా మురుగు నీరు వెళ్లటంతో చనిపోయినట్లు వైద్యులు తెలిపారు.

వర్షపునీటిలో పడి..

కొత్తపేట జెండాచెట్టు సమీపంలో వించిపేటకు చెందిన షేక్ ముర్తాజ్ (46) వన్‌టౌన్‌లోని ఓ బంగారం వర్క్‌షాపులో ఆభరణాలు, పాత ఐరన్ వ్యాపారం చేస్తున్నారు. మంగళవారం రాత్రి బైకుపై ఇంటి నుంచి బయటకు వెళ్లారు. వర్షం భారీగా కురవటంతో రోడ్లు జలమయమయ్యాయి. బైకును జెండాచెట్టు సమీపంలో పార్క్ చేయగా, ప్రమాదవశాత్తు వర్షపు నీటిలో పడిపోయారు. బుధవారం తెల్లవారుజామున జెండాచెట్టు ఎదురుగా, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పక్కనే ఉన్న చెట్టు వద్ద మృతదేహం కనిపించింది. స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కొత్తపేట పోలీసులు మృతులు మధుసూదన్‌రావు, ముర్తాజ్ ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాలను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నేలకూలిన చెట్టును ఢీకొని..

వర్షం కారణంగా మంగళవారం రాత్రి ఆంధ్రా లయోల కళాశాల ప్రధాన గేటు దగ్గర భారీచెట్టు నేలకొరిగింది. రాత్రి సమయంలో చెట్టు కూలడం, అదే సమయంలో వర్షం కురుస్తుండటంతో అటుగా బైకుపై వెళ్తున్న తుల్లూరి మహేశ్‌బాబు(36) చెట్టును ఢీకొట్టి అక్కడికక్కడే చనిపోయారు. ఇది గమనించిన వాహనచోదకులు పోలీసులకు సమాచారం అందించారు. మాచవరం సీఐ ప్రకాశ్ ఘటనా స్థలానికి చేరుకుని మృతుడు గుణదల హరిజనవాడకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కుటుంబసభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి పంపించారు. మహేశ్‌కు భార్య స్వాతి, పాప, బాబు ఉన్నారు. యనమలకుదురు శివాలయం వద్ద ఎలక్ట్రికల్ షాప్ నడుపుతున్నారు. మరో ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుకోవాల్సిన తన భర్త విగతజీవిలా మారడంతో భార్య స్వాతి హృదయవిదారకంగా విలపించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాన.. వరద

(5వ పేజీ తరువాయి)

భారీవర్షం కురవడంతో పొలాల్లోకి నీరు మోకాలు లోతున చేరి పైరు నీటమునిగింది. దీంతో కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ, మోపిదేవి, చల్లపల్లి, తోట్లవల్లూరు, ఉయ్యూరు, పెదపారుపూడి తదితర మండలాల్లో వరిపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. వారం కిందటి వరకు సాగునీరు అందక మొవ్వ, మచిలీపట్నం, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని వరిపొలాలు నెర్రెలివ్వగా, నేడు పొలాల్లోకి భారీగా నీరు చేరి పైరు నీటిలో మునిగిపోయింది. ఒకటీ రెండు రోజులైతే పర్లేదు కానీ, వారం పైబడి ఇదే పరిస్థితి ఉంటే పైరు కుళ్లిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐనంపూడిలో పిడుగుపడటంతో పశువుల చావిడి దగ్ధమైంది. రెండు పశువులు మృతి చెందాయి. ఉంగుటూరు మండలం నందమూరు వద్ద ఆటోపై తాటిచెట్టు పడటంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. పెదపారుపూడిలోని పడమటి పొలాల్లోకి నీరు చేరడంతో వరి నీటమునిగింది. కోడూరు మండలం చినగుడుమోటు, చల్లపల్లి మండలంలోని లంక గ్రామాల్లో బలమైన గాలులకు అరటి తోటలు నేలకొరిగాయి.

ప్రకాశం బ్యారేజీ వద్ద ప్రమాద హెచ్చరిక

(5వ పేజీ తరువాయి)

నుంచి 2లక్షల58వేల223, కీసర నుంచి 24,671, పాలేరు నుంచి 13,283 క్యూసెక్కుల నీరు బ్యారేజీకి చేరుతుండగా, తూర్పుడెల్టా పరిధిలోని కాల్వలకు 3,117, పశ్చిమ డెల్టాకు 1,016 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. నాగార్జున సాగర్ నుంచి పులిచింతల ప్రాజెక్టుకు 2.75 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. ఈ ప్రాజెక్టు తొమ్మిది గేట్లను నాలుగు మీటర్ల మేర ఎత్తి ఇన్‌ఫ్లో దిగువకు వదులుతున్నారు. ఇదంతా ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుతోంది.

ఈదురుగాలులకు నేలవాలిన అరటి



చల్లపల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : కుండపోత వర్షానికి తోడు ఈదురుగాలులు వీయటంతో అరటిరైతులు తీవ్రంగా నష్టపోయారు. మరికొద్ది రోజుల్లో చేతికందే దశలో అరటి చెట్లు గాలులకు నేలవాలటంతో నోటికందాల్సిన పంట నేలవాలినట్లయింది. చల్లపల్లి మండలం నడకుదురు, నాదెళ్లవారిపాలెం తదితర గ్రామాల్లో అరటిచెట్లు గాలులకు పడిపోయాయి. గాలుల తీవ్రతకు పూర్తిగా మొదలుకంటా చెట్లు పడిపోయాయి. కర్పూర రకం అరటి తయారీ దశలోనూ, కోత దశలోనూ ఉండగా గాలుల ప్రభావంతో పంట చేతికి రాకుండా రైతులు నష్టపోవాల్సివచ్చింది. శ్రావణమాసం, వినాయకచవితి పర్వదినాల నేపథ్యంలో అరటిపండ్లకు డిమాండ్ ఉంటుంది. ఎప్పటికప్పుడు తయారీ గెలలు కోసుకుని విక్రయించుకునే రైతులు గాలులకు అరటిచెట్లు పడిపోవటంతో తీవ్రంగా నష్టపోయారు.



చల్లపల్లి : ఈదురుగాలులకు మంగళవారం రాత్రి పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. చల్లపల్లి-వక్కలగడ్డ ప్రధాన రహదారిలోనూ, కరకట్టపై పలు చోట్ల చెట్లు కొమ్మలు విరిగిపడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది. రహదారికి అడ్డుగా పడిన కొమ్మలను తొలగించి వాహనాల రాకపోకలకు ఇబ్బందిలేకుండా చేశారు. కరకట్టపై నాదెళ్లవారిపాలెం పరిధిలో చెట్టుకొమ్మలు విరిగిపడటంతో వాహనదారులకు అసౌకర్యం ఏర్పడింది.

ఉమ్మడికృష్ణా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు 17న

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కృష్ణాజిల్లా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఈనెల 17న విజయవాడ మధురానగర్‌లో కేంద్రీయ విద్యాలయం గ్రౌండ్స్‌లో నిర్వహిస్తునట్టు బాల్ బాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి పి బాలాజీ తెలిపారు. క్రీడాకారులు జూనియర్స్, సీనియర్లకు విడివిడిగా పోటీలు నిర్వహిస్తున్నట్టు బాలాజీ తెలిపారు.వివరాలకు 9440135193కు ఫోన్ చేయవచ్చన్నారు.

గ్రేటర్ విజయవాడకు కృషి చేయాలి

- డీఆర్సీ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)


డీఆర్సీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కేశినేని చిన్ని చిత్రంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యేలు

విజయవాడ సిటీ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వంగా వ్యవహరిస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ అధ్యక్షతన రైతుశిక్షణ కేంద్రంలో బుధవారం జిల్లా సమీక్షా కమిటీ(డీఆర్సీ) సమావేశం జరిగింది. సమావేశంలో అధికారుల పనితీరుపై ఎంపీతో పాటు ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. కంచల-వేదాద్రి ఎత్తిపోతల పథకానికి విద్యుత్ సరఫరా ఇవ్వాలని సాక్షాత్తు విద్యుత్ శాఖ మంత్రితో చెప్పించినా.. అధికారులు ఇప్పటి వరకు చేయలేదని ఎంపీ అన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం దుర్గగుడిని అభివృద్ధి చేయాలని, భక్తులు సమర్పిస్తున్న కానుకలను కాపాడాలని కోరారు. జగ్గయ్యపేట, విస్సన్నపేట, నందిగామల్లోని ఆటోనగర్‌ల దుస్థితిపై చర్యలు తీసుకోవాలన్నారు.

జీవో 30 నిర్వీర్యం చేస్తున్నారు

- ఎమ్మెలే బొండా ఉమా

150 గజాలలోపు అసైన్డ్ నివేశన స్థలాలను పేదలైన లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం జీవో 30 విడుదల చేసిందని, రెవెన్యూ అధికారుల పనితీరు ఈ జీవోను నిర్వీర్యం చేస్తున్నదని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా అన్నారు. వాంబేకాలనీ, గిరిపురం తదితర ప్రాంతాల్లో ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు సిద్ధంగా ఉన్న లబ్ధిదారులను ఆర్డీవో, ఎమ్మార్వో ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. పీఎం సూర్యఘర్ పథకానికి లబ్ధిదారులు ఎన్నిసార్లు తిరగాలని విద్యుత్‌శాఖ అధికారులను నిలదీశారు.

ఆర్ అండ్ బీ సీఈ కార్యాలయం వద్ద ధర్నా చేస్తా

- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

మైలవరం-నూజివీడు ప్రధాన రహదారి అభివృద్ధికి రూ.7.50 కోట్లు మంజూరు చేసిందని, దీనికి అంచనాలు తయారు చేసి టెండర్‌లు పిలవకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లాయని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలమయంగా ఉన్న రోడ్డుపై ప్రయాణం నరకంగా మారుతుందని, ప్రమాదాల్లో ఇటీవల ఆరుగురు మరణించారని, 20 మంది తీవ్ర గాయాల పాలయ్యారని, దీనికి పూర్తి బాధ్యత ఆర్ అండ్ బీ అధికారులదే అన్నారు. ఇదే కొనసాగితే సీఈ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తానన్నారు. కందులపాడు-విస్సన్నపేట రోడ్డుకు కేంద్రం నుంచి సీఆర్ఐఎఫ్ నిధులు రూ.40 కోట్లు మంజూరైనా.. అధికారుల నిర్లక్ష్యంతో వెనక్కి వెళ్లాయన్నారు.

అభివృద్ధికి రెవెన్యూ మోకాలడ్డు

- ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరంలో నియోజకవర్గంలో గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, కానీ స్థలం కేటాయించకపోవడంతో ఏర్పాటు ఆలస్యం అవుతుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నిస్సహాయత వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి 50 ఎకరాలు అందుబాటులో ఉన్నా.. అటవీ భూమి అని రెవెన్యూ అధికారులు కొర్రీలు పెడుతున్నారన్నారు. రామవరప్పాడు నుంచి ఎయిర్ పోర్టు వరకు ఉన్న జాతీయ రహదారి మరమ్మతులు చేయాలని కోరారు.

ల్యాండ్ సర్వే రికార్డులు నేటికీ కృష్ణాజిల్లాలోనే..

- ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట నియోజవర్గంలో సీలింగ్ ల్యాండ్ అక్రమమార్కుల పాలవుతుందని, ఈ భూములను 22(ఎ) నిషేధిత భూముల జాబితాలో చేర్చాలని వేడుకున్నా.. ఆ దిశగా అధికారులు పని చేయడం లేదని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) మండిపడ్డారు. జిల్లా విభజన జరిగినా ఈ భూములకు సంబంధించిన సర్వే రికార్డులు నేటికీ కృష్ణాజిల్లాలోనే ఉండిపోయాయన్నారు. జీవో 30ని రెవెన్యూ అధికారులు అమలు చేయకపోవడంతో దుర్గాపురం, ఆర్టీసీ కాలనీ, వైవీ కాలనీల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కంచెల-వేదాద్రి ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

- తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి

పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, గతంలో ప్రారంభించిన పథకానికి గత ప్రభుత్వం రోడ్లను పగలగొట్టి పైప్‌లైన్ వేయకుండా వదిలేసిందని ఎమెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు అన్నారు. ఈ పథకాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఎ.కొండూరు మండలంలోని కిడ్నీ బాధత గ్రామాలు, తండాలకు కృష్ణాజలాలను అందించే పథకం కొండపల్లి వద్ద ఆర్‌వోబీ అడ్డంకుల కారణంగా ఆలస్యం అవుతుందన్నారు.

కాంట్రాక్టర్‌ల అవినీతిపై చర్యలు తీసుకోండి

- నందిగామ ఎమ్మెల్యే సౌమ్య

ఆర్ అండ్ బీ కాంట్రాక్టర్‌లు కుమ్మక్కై 60 శాతం తక్కువగా టెండర్‌లు వేసి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని పక్కదారి పట్టిస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సభ దృష్టికి తీసుకొచ్చారు. నియోజకవర్గంలో నందిగామ-పొక్కునూరు రోడ్డును అభివృద్ధి చేయాలని, ఎత్తిపోతల ప్రాజెక్ట్‌లకు రిపేర్లు చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. గుడిమెట్ల గ్రామాన్ని పర్యాటకకేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు.

అధికారులపై ఆగ్రహం

(5వ పేజీ తరువాయి)

అధికారుల నిబంధనలే అడ్డుగా మారుతున్నాయి. నీటిపారుదల ప్రాజెక్టులు ముందుకు సాగడం లేదు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో జీవో 30 మరుగున పడింది. రైతులను ఎరువుల కొరత వేధిస్తోంది. ల్యాండ్ సీలింగ్ రికార్డులు నేటికీ కృష్ణాజిల్లాలోనే ఉన్నాయి, వాటిని ఎన్టీఆర్ జిల్లాకు తీసుకురావడంలో విఫలమవుతున్నారు.' ఎన్టీఆర్ జిల్లా సమీక్ష సమావేశంలో నగర, జిల్లా యంత్రాంగాలపై ప్రజాప్రతినిధులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ అధ్యక్షతన నగరంలోని రైతు శిక్షణ కేంద్రంలో బుధవారం జిల్లా సమీక్ష కమిటీ (డీఆర్సీ) సమావేశం జరిగింది. సమావేశంలో అధికారుల పనితీరుపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో పలువురు ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను సమావేశంలో ఏకరువు పెట్టారు.

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా పనిచేయండి : ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్

ప్రజల సమస్యలను పరిష్కరించి, వారి జీవన ప్రమాణాలు పెంచేలా అధికారులు పని చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ అధికారులకు సూచించారు. గత డీఆర్సీ సమయంలో ఎమ్మెల్యేలు ప్రస్తావించిన 55 సమస్యల్లో ఇప్పటి వరకు 19 సమస్యలను మాత్రమే పరిష్కరించడం అధికారుల పనితీరును తేటతెల్లం చేస్తోందన్నారు. ఎమ్మెల్యేలు చెప్పిన సమస్యల పరిష్కారంపై ఉదాసీనంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. నగరంలో ప్రధాన సమస్యగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థకు 2015లోనే నిధులు మంజూరైనా ఇప్పటి వరకు మున్సిపల్ అధికారులు డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయకపోవడం వారి పనితీరును ప్రదర్శిస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని హెచ్చరించారు. 2024-25లో ఎన్టీఆర్ జిల్లా జీడీపీ రూ.94,561 కోట్లు ఉందని, 2025-26 నాటికి రూ.లక్షా12 వేల057 కోట్లకు చేరాలని, ఆ దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. పీ4 అమలు విషయంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	232
చికెన్ స్కిన్‌లెస్	242



నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 505

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గన్నవరం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ ఉద్యోగులకు మెడికల్ లీవ్‌కు సంబంధించి పూర్తి జీతం చెల్లించాలని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ గన్నవరం క్లస్టర్ అధ్యక్షుడు వి.సాంబశివరావు అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజ్ వద్ద బుధవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్(ఎన్ఎంయూఏ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ పరంగా వేతనాలు చెల్లించాలన్నారు. తీవ్రమైన అనారోగ్యమైన కారణాలతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడీలను కేటాయించాలని చెప్పారు. అసోసియేషన్ డిపో కార్యదర్శి నాగిరెడ్డి, జ్యోతికుమార్, రాజు, రంగారావు, ఉషారాణి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆటోపై విరిగిపడిన తాటిచెట్టు

● డ్రైవర్‌కు తీవ్రగాయాలు

ఉంగుటూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : బంధువులను ఎక్కించుకుని వచ్చేందుకు వెళుతున్న ప్యాసింజర్ ఆటోపై తాటిచెట్టు విరిగిపడటంతో ఆటో డ్రైవర్‌కు తీవ్రగాయాలైన సంఘటన తేలప్రోలు-ఉయ్యూరు ప్రధాన రహదారిపై నందమూరు వద్ద జరిగింది. ఉంగుటూరు ఎస్సై యు. గోవిందు తెలిపిన వివరాల ప్రకారం.. ముక్కపాడుకు చెందిన నక్కా శ్రీనివాసరావు (55) ఆటో డ్రైవర్ కంకిపాడులోని బంధువులను ఎక్కించుకుని వచ్చేందుకు తన ఆటోలో బుధవారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో బయలు దేరాడు. నందమూరు అడ్డరోడ్డు సమీపంలోకి వచ్చేసరికి రోడ్డుపక్కన వున్న తాటిచెట్టు ఒక్కసారిగా ఆటోపై విరిగిపడింది. ఈ ఘటనలో ఆటో ధ్వంసం కాగా ఆటో డ్రైవర్ శ్రీనివాసరావుకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడిని స్థానికుల సహాయంతో ఉయ్యూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆటోలో డ్రైవర్ ఒక్కడే వుండటం, ప్యాసింజర్లు ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. గత రాత్రి ఎడతెరపిలేకుండా కురిసిన వర్షం కారణంగా తాడిచెట్టు కూలినట్లు తెలుస్తోంది.



టైలర్స్ రాష్ట్రఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామికి వినతిపత్రం అందిస్తున్న టైలర్లు

టైలర్లను ఆదుకోవాలి

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : నానాటికి ఉపాధి కోల్పోతున్న టైలర్లను ఆదుకోవడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని హనుమాన్‌జంక్షన్ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు టైలర్స్ రాష్ట్ర ఫెడరేషన్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాత్రి ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ ఆకాశపు స్వామి హనుమాన్‌జంక్షన్ వచ్చిన సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. టైలర్సుకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, వర్కుషాపులకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రెడ్డి నరసింహారావు, తాడి శ్రీనివాసరావు, కొమ్మూరి సాంబశివరావు, కరిముల్లా, రెడ్డి లత తదితరులు ఉన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక అప్పనవీడు గ్రామానికి చెందిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని వలివెల వరలక్ష్మికి కాలేజీ ఫీజులు నిమిత్తం మానవత హనుమాన్‌జంక్షన్ శాఖ రూ.7,500లు ఆర్థికసాయం అందించింది. బుధవారం మానవత కార్యాలయంలో ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో మానవతశాఖ నిర్వాహకులు ఘంటా ఇందిరాదేవి, ఘంటా సత్యనారాయణ, నారగాని కొండలరావు, వడ్డి రాజేశ్వరరావు, పీవీ.చలం, కొట్నాని రామచంద్రరావు, చెక్కా సుబ్బారావు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు అందిస్తాం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సహకార వ్యవస్థ ద్వారా రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు అందిచడానికి నిరంతరం పాటు పడతామని తిప్పనగుంట పీఏసీఎస్ చైర్‌పర్సన్ మాదాల శ్రీనివాసరావు అన్నారు. తిప్పనగుంట పీఏసీఎస్‌లో డైరెక్టర్లు గుగ్గిలం కృష్ణ, మద్దాల పాపతో కలిసి ఆయన పదవీబాధ్యతలు స్వీకరించారు. పీఏసీఎస్ చైర్‌పర్సన్లు కలపాల నాని, అవిర్నేని భవానిశంకర్, రైతు నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, పొట్లూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోబీల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్

● పెద అవుటపల్లిలో ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ట్రైనీ కలెక్టర్ ఫర్హీన్ జహీద్ నేతృత్వంలో అధికారుల బృందం



వీరవల్లి ఆర్వోబీ నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, ట్రైనీ కలెక్టర్ ఫర్హీన్‌జహీద్

ఉంగుటూరు/ హనుమాన్‌జంక్షన్ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : పెదఅవుటపల్లిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి కేంద్రం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. దీంతో రైల్వే గేటు దగ్గర వాహనదారుల నిరీక్షణకు త్వరలో తెరపడనుంది. సుమారు రూ. 110 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రతిపాదిత రైల్వే ఓవర్ బ్రిడ్జి స్థలాన్ని బుధవారం జిల్లా ట్రైనీ కలెక్టర్(అసిస్టెంట్ కలెక్టర్)ఫర్హీన్ జహీద్, ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, ఇతర సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. పెదఅవుటపల్లి రైల్వే ఎల్‌సీ గేటు నెం.324నందు 6.8ఎకరాల విస్తీర్ణంలో ఆర్వోబీ నిర్మాణం చేపట్టనుండటంతో భూసేకరణ జరిపే ప్రాంతాలను అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. కాంపిటెంట్ అథారిటీ ల్యాండ్ ఎక్విజిషన్(కాలా)లో భాగంగా బ్రిడ్జి స్థలసేకరణ ప్రక్రియతోపాటు ఇతర అన్ని పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తిచేయాలని ట్రైనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈ డి.బలరామ్, రైల్వేశాఖ ఎస్ఎస్ఈ (ఏలూరు) సుందర్‌సేన్, తహసీల్దార్ జాలాది విమల కుమారి, డీటీ సీహెచ్.చిట్టిబాబు, ఆర్ఐ బి.సూర్యకాంతి, మండల సర్వేయర్ జ్యోతి, వీఆర్వోలు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వీరవల్లి- ఆగిరిపల్లి రహదారిలో..

వీరవల్లి- ఆగిరిపల్లి రహదారిలోని వీరవల్లి వద్దగల రైల్వేగేటుకు ప్రత్యామ్నాయంగా ప్రజాసౌకర్యార్థం ఆర్వోబీ నిర్మాణానికి క్షేత్రస్థాయిలో స్థలపరిశీలన చేయడం జరుగుతుందని ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం అన్నారు. వీరవల్లి, అంపాపురం వద్ద ఆర్వోబీ నిర్మాణాలకు అవసరమైన స్థల సేకరణ నిమిత్తం ట్రైనీ కలెక్టర్ ఫర్హీన్‌జహీద్, తహసీల్దార్ మురళీకృష్ణ, ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. నిర్మాణానికి అవసరమైన భూములను, ఆర్వోబీ నిర్మాణం వల్ల కోల్పోయే భూ వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ట్రైనీ కలెక్టర్ ఫర్హీన్ జహీద్‌కు వివరించారు. వీరవల్లి ఆర్వోబీ చివరి స్థానంలో రంగన్నగూడెం, కొమ్మూరు వెళ్లే రహదారులకు ప్రజలు, రైతుల సౌకర్యార్థం వైజంక్షన్ గానీ, సర్కిల్ గానీ ఏర్పాటు చేయాలని స్థానిక రైతు నాయకుడు గుండపనేని ఉమా వరప్రసాద్ అధికారులను కోరారు. రైల్వేశాఖ నివేదిక ఆధారంగా తుది ప్రణాళిక సిద్ధమవుతోందని, ప్రజల అవసరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. మండల సర్వేయర్ ఫణికుమార్, వీఆర్వో సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



నీటమునిగిన కానూరులోని యడ్లపల్లి సత్యంగారి వీధి

భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం

● రాకపోకలకు తీవ్ర అంతరాయం ● అస్తవ్యస్త డ్రెయినేజీతో అవస్థలు
● ఇబ్బందిపడుతున్న స్థానికులు ● పట్టించుకోని అధికారులు

కానూరు, ఆగస్టు13 (ఆంధ్రజ్యోతి): కానూరు మహదేవపురం కాలనీ 80 అడుగుల రోడ్డుకు ఆనుకొని ఉన్న పలు కాలనీ రోడ్లు నీటమునిగాయి. మంగళవారం రాత్రి నుంచి బుధవారం వరకు కురిసిన భారీ వర్షానికి కాలనీలలోని రోడ్లు నీట మునగడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మహదేవపురం కాలనీ రోడ్డు మన కల్యాణమండపం సమీపంలోని యడ్లపల్లి సత్యంగారి వీధి పూర్తిగా వర్షం, డ్రెయినేజీ నీటితో నిండిపోయింది. ఈ రోడ్డు మధ్య నీటిలో నిలువెత్తు గోతులు ఉండటంతో వాహనచోదకులు, పాదచారులకు ప్రాణసంకటంగా మారింది. ముఖ్యంగా సమీపంలో నిర్మిస్తున్న అపార్టుమెంట్‌ల వారు తమ నిర్మాణాల వద్ద డ్రెయినేజీ వ్యవస్థను మూసివేయడంతో నీరు ముందుకు వెళ్లడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల పలు అపార్టుమెంట్ సెల్లార్‌లలోని లిఫ్టుల వద్దకు మురుగు, వర్షం నీరువస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య గత కొంతకాలంగా ఉన్నా మున్సిపల్ అధికారులు పట్టించుకున్న దాఖలాల్లేవని ఆరోపణలు వినిస్తున్నాయి. దీనిపై తాడిగడప మున్సిపల్ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కాలనీల వాసులు కోరుతున్నారు.

నీట మునిగిన పంట పొలాలు



ప్రొద్దుటూరులో నీట మునిగిన వరి పొలం

కంకిపాడు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలు గ్రామా ల్లోని పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. గత నెల రోజులుగా రైతులు కష్టపడి వేసిన నాట్లు నీట మునిగాయి. పంట పొలాలు పూర్తిగా చెరువును తలపిస్తున్నాయి. మద్దూరులో ఏనుగుకోడు ఎగదన్నడంతో ఆయా పరిసర ప్రాంతాల్లో సుమారు 250 నుంచి 300 ఎకరాలు నీట మునిగాయి. ప్రొద్దుటూరు, పునాదిపాడు, ఉప్పలూరు, ఈడుపుగల్లు గ్రామాల్లో అధిక సంఖ్యలో పంట పొలాలు నీట మునిగాయి. మరో పక్క గొడవర్రులోని వైఎస్ఆర్ జగన్ కాలనీల పరిస్థితి అధ్వానంగా మారింది.



పోరంకి పార్టీ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేస్తున్న బోడె ప్రసాద్

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పెనమలూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ రూ.19.25 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. పోరంకి టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. నాయకులు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, తోటకూర ఉదయభాస్కర్, బోడె సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. **హనుమాన్‌జంక్షన్:** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సారధ్యంలో ప్రజలకు చేరువ చేయడానికి కృషి చేస్తున్నట్లు టీడీపీ జంక్షన్ పట్టణ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు అన్నారు. బాపులపాడులో పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. **గన్నవరం:** పేద రోగులకు మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ప్రభుత్వం చేయూతనందిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. పలువురికి మంజూరైన సీఎంఆర్ చెక్కులను, ఎల్‌వోసీలను అందజేశారు. **హనుమాన్‌జంక్షన్‌రూరల్:** పేదలకు అత్యవసర సమయాల్లో అండగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తోందని టీడీపీ నాయకుడు కలపాల రాధాకృష్ణమూర్తి, మండల బీసీసెల్ అధ్యక్షుడు రాజులపాటి నాగరాజు అన్నారు. రేమల్లె, బండారుగూడెం గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మంజూరు చేయించిన రూ.లక్ష విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం అందజేశారు.



ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును సత్కరిస్తున్న గొట్టిపూళ్ల వీరబాబు

రైతు శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలి

గన్నవరం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసి వారి మన్ననలు పొందాలనిఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మండలంలోని సూరంపల్లి పీఏసీఎస్ చైర్ పర్సన్ గొట్టిపూళ్ల వీరబాబు, డైరెక్టర్ లు రామినీడు బసవపూర్ణయ్య, బాల నాయక్ లు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే యార్లగడ్డను బుధవారం కలిసి పూల బొకే అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సకాలంలో రైతులకు రుణాలు, ఎరువులు అందజేయాలని సూచించారు. టీడీపీ నాయకులు తోట శ్రీనివాసరావు, గొట్టిపూళ్ల శ్రీనాథ్, చిమట కాసులు, గొట్టిపూళ్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందు తాగిన యువకుడి మృతి

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ఆత్మహత్యయత్నానికి పాల్పడిన వేలేరు గ్రామానికి చెందిన మోతే పోతురాజు (32) విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. జంక్షన్ ఎస్సై వి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. అప్పులు బాధ తాళలేక ఈ నెల 10న మృతుడు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



ముఖ్య అతిథి మోహన్‌తోపాటు పలువురు ప్రతినిధులు

అవయవదానంపై అవగాహన పెరగాలి

జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మోహన్ వెల్లడి

కానూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏపీ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎ. మోహన్ అన్నారు. అవయవదానం దినోత్సవం సందర్భంగా బుధవారం కానూరులోని సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీలో వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్, మణిపాల్ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అవయవదానం అవగాహన కార్యక్రమంలో మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిద్ధార్థ వర్సిటీ వైస్ చాన్సలర్ పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, అవయవ దానం అనేది రెండోసారి జీవించే అవకాశం కల్పించడమేనని విద్యార్థులను ప్రేరేపించారు. కార్యక్రమంలో వర్సిటీ ప్రో. వీసీ ఏవీ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ ఎం. రవిచంద్, డీన్ ఆఫ్ అడ్మిషన్స్ జీఎస్ఎన్ స్వామి, మణిపాల్ హాస్పిటల్స్ డైరెక్టర్ జె. రామానుజయరెడ్డి, వర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి. శివరాం ప్రసాద్, ప్రోగ్రాం అధికారులు మాధవి, వేణుగోపాల్‌రెడ్డితోపాటు మణిపాల్ ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

కలవపాముల పాఠశాలకు ప్రింటర్ వితరణ

ఉయ్యూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సృజనాత్మకత పెంపొందించేందుకు ఉపయోగ పడే ఉపకరణాలు వితరణగా అందజేయడం అభినందనీయమని కలవపాముల మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బి.భారతి అన్నారు. పాఠశా ఉపాధ్యాయని శ్రీలత సోదరుడు కాలిశెట్టి సీతారామ్ రూ. 20వేలు విలువ చేసే కలర్ ప్రింటర్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ మోక్షభాగ్యంకు బుధవారం అందజేశారు.

రిహాబిలిటేషన్ సెంటర్‌లో అన్న సమారాధన

ఉయ్యూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సామాజిక సేవా కార్యక్రమాల్లో ఉయ్యూరు రోటరీక్లబ్ ముందంజలో ఉంటుందని క్లబ్ అధ్యక్షుడు చొప్పరపు నాగసుబ్రమణ్యం అన్నారు. స్థానిక శిరీషా రిహాబిలిటేషన్ సెంటర్‌లో 100మంది విద్యార్థులకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన అన్న సమారాధను ఆయన ప్రారంభించారు. క్లబ్ సెక్రటరీ అమీర్ మీర్జా, రిహాబిలిటేషన్ సిబ్బంది పాల్గొని సేవలందించారు.



తాడిగడప డొంకరోడ్డులో తిరంగా ర్యాలీ



బాపులపాడు పంచాయతీ, మండల పరిషత్ ఆధ్వర్యంలో..

వాడవాడలా తిరంగా ర్యాలీ

● ఉత్సాహంగా పాల్గొన్న స్థానికులు, విద్యార్థులు
● హోరెత్తిన దేశభక్తి నినాదాలు

పెనమలూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ప్రధాని మోదీ, జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీరాం ఆదేశాల మేరకు తాడిగడప మునిసిపాలిటీలోని డొంకరోడ్డులో బుధవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలి, తిరంగా ర్యాలీలో అందరూ పాల్గొనాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని బీజేపీ నాయకులు గోపిశెట్టి దుర్గాప్రసాద్ తెలిపారు. తాడిగడప డొంకరోడ్డు, యనమలకుదురులోని సూర్య విద్యానికేతన్‌లో తిరంగా యాత్ర నిర్వహించారు.

ఉయ్యూరు : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ పతాకాలతో ప్రదర్శన నిర్వహించారు. ఏఎంసీ కార్యాలయం నుంచి కాటూరు రోడ్డువరకు ప్రదర్శన చేశారు. సర్పంచ్‌ల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోలి వసంతకుమార్, సాయిపురం సర్పంచ్ జాన్ బాషా, విజయ్‌కుమార్ అంజిబాబు, సాయి, ఏఎంసీ సెక్రటరీ మంగమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉంగుటూరు : జాతీయ జెండా గొప్పతనాన్ని, స్ఫూర్తిని క్షేత్రస్థాయిలో చాటిచెప్పాలని ఎంపీపీ వడ్లమూడి సరోజిని పిలుపునిచ్చారు. ఎంపీడీవో ఇసత్యకుమార్ ఆధ్వర్యంలో బుధవారం హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో ఇ.సత్యకుమార్, తహసీల్దార్ జాలాది విమలకుమారి, ఈవోపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో టి.వినీల పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్: ప్రతి పౌరుడు దేశ భక్తిని అలవర్చుకోవాలని బాపులపాడు ఇన్‌చార్జి ఎంపీడీవో తిరుమల త్రినాథరావు అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం బాపులపాడు గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నుండి అంగన్‌వాడీ వర్కర్లు, సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది. జడ్పీ హైస్కూల్ నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.


హనుమాన్‌జంక్షన్‌రూరల్: కొత్తపల్లి, ఓగిరాల, కానుమోలు, ఆరుగొలను గ్రామాల్లో బుధవారం సచివాలయ సిబ్బందితో కలసి హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



ఉయ్యూరులో..



ఉంగుటూరులో..



విజయవాడ : అలంకార్	మచిలీపట్నం : రేవతి
విజయవాడ : స్వర్ణమల్టీప్లెక్స్	మచిలీపట్నం : సిరికృష్ణ
విజయవాడ : జి3 రాజ్ యువరాజ్	మచిలీపట్నం : వరం PVR INOX
విజయవాడ : ఊర్వశి INOX	గుడివాడ : ABR సినిమాస్
ఎంజిరోడ్ : లైలా INOX	గుడివాడ : మిని భాస్కర్
లబ్బీపేట : పీవీపి సినీపోలీస్	కైకలూరు : జి3 విజయలక్ష్మి
లబ్బీపేట : పివిఆర్‌సినిమాస్	బంటుమిల్లి : శ్రీదుర్గామహల్
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	లక్ష్మీపురం : అంజనాసినీమ్యాక్స్
పటమట : LEPL INOX	మానికొండ : వెంకటేశ్వర
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	గన్నవరం : శాంతి
వన్‌టౌన్ : సాయిరామ్ స్క్రీన్స్	తేలప్రోలు : రామ్‌గోపాల్
భవానీపురం : స్వాతి	హనుమాన్‌జంక్షన్ : కె.ఎస్.టాకీస్
పాయకాపురం : తారాస్క్రీన్స్	నూజివీడు : ద్వారకకాంప్లెక్స్
పాయకాపురం : రవీంద్రసినిమాస్	నూజివీడు : సత్యనారాయణ
గుణదల : రామ్ సినిమాస్	ఆగిరిపల్లి : అనుడీలక్స్
కానూరు : శ్రీవిజయలక్ష్మి	ఇబ్రహీంపట్నం : బాలాజీవికానియా
పోరంకి : బాలాజీసినివిల్లా	కొండపల్లి : శివకృష్ణ
కంకిపాడు : శ్రీవిజయలక్ష్మి	కంచికచర్ల : పివిఆర్‌సినీప్లెక్స్
ఉయ్యూరు : దీపక్‌మహల్	నందిగామ : విజయ
చల్లపల్లి : సాగర్	జగ్గయ్యపేట : శ్రీఅలంకార్ సినిమాస్
పామర్రు : శివరామ్	మైలవరం : నారాయణ
అవనిగడ్డ : వెంకటేశ్వర	తిరువూరు : వెంకటేశ్వర
కోడూరు : శ్రీలక్ష్మీటాకీస్	విస్సన్నపేట : శ్రీరామ్

BHARATHI ENTERPRISES
thr ANNAPURNA STUDIOS (P) LTD release



GOLD FINANCE



బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-209467

WANTED

విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. సెక్యూరిటీ గార్డ్సు, ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్, హోటల్ ఎక్స్‌పీరియన్స్, ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్, ఆకర్షణీయమైన జీతం సంప్ర : 72888 85598
AJB-548

FLAT FOR SALE

14 లక్షలకే మురళీనగర్‌లో 3వ ఫ్లోర్‌లో సింగిల్ బెడ్‌రూమ్ పెంట్‌హౌస్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సంప్ర: 93810 60509
AJB-209469

లీజుకు

జి.కొండూరు మండలం, కట్టుబడిపాలెం ప్రక్కన, కవులూరి వెళ్లే దారిలో రన్నింగ్‌లో ఉన్న పార్కింగ్ టైల్స్ తయారుచేయుటకు లీజుకు ఇవ్వబడును. సంప్ర: 98664 93675
AJB-235613

స్థలం అమ్మకము

నేషనల్ హైవే ప్రక్కన కాజ నందు CRDA అప్రూవల్‌తో 200 గజాలు స్థలం ప్లాట్ నెంబర్ 81 అమ్మకానికి కలదు. ఫోన్ : 9491507198
AJG-248604

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మింపబడిన /క్లెయిమ్స్‌కు, బట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడిపిటి





పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609

పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

స్వాతంత్ర్య దినోత్సవానికి పటిష్ట భద్రత

● డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

విజయవాడ సిటీ, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఈ నెల 15 తేదీన జరిగే స్వాతంత్ర్య దిన వేడుకలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా వెల్లడించారు. స్టేడియంలో జరుగుతున్న పనులను, పోలీస్ పరేడ్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని భద్రత చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పోలీసు అధికారులకు డీజీపీ సూచించారు. స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, భద్రతా పరంగా ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఏడీజీ మధుసూదనరెడ్డి, జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, ఐజీ రాజకుమారి, డీసీపీలు సరిత, తిరుమలేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని మంత్రికి వినతి


అచ్చెన్నాయుడుకు వినతిపత్రం ఇస్తున్న నేతలు

గవర్నర్‌పేట, ఆగస్టు 13 (ఆంధ్ర జ్యోతి): అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలు విధింపు నేపథ్యంలో ఆక్వా రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘాల నేతలు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కె.అచ్చెన్నాయుడును కోరారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, ఆక్వా రైతు సంఘం నేత బి. బలరామ్, రైతు సంఘం సీనియర్ నాయకుడు వై.కేశవరావు నేతృత్వంలో ప్రతినిధి బృందం మంత్రిని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిసి వినతిపత్రం అందజేసింది. స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అధికారులతో ఆక్వా సమస్యపై సమీక్ష చేస్తున్నామని, ఫీడ్, సీడ్ ధరలు తగ్గించే విషయం మాట్లాడుతానని, విద్యుత్ సబ్సిడీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చినట్లు రైతు సంఘాల నేతలు తెలిపారు.

నేడు, రేపు బస్సుల దారి మళ్లింపు

బస్‌స్టేషన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో ఈ నెల 15న స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని గురు, శుక్రవారాల్లో సిటీ టెర్మినల్‌కు వచ్చే బస్సులను దారిమళ్లిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.వై.దానం ఒక ప్రకటనలో తెలిపారు. సిటీ బస్సు టెర్మినల్‌కు వచ్చే బస్సులన్నింటినీ రైల్వే స్టేషన్, కె.ఆర్.మార్కెట్ వరకే నడుపుతారని పేర్కొన్నారు. నూజివీడు, విస్సన్నపేట, సత్తుపల్లి వెళ్లే బస్సులు ప్రస్తుతం సింగ్‌నగర్, ఏలూరు లాకులు, చల్లపల్లి బంగ్లా, పోలీస్ కంట్రోల్ రూమ్ మీదుగా సిటీ బస్ టెర్మినల్‌కు వస్తున్నాయని, అయితే గురు, శుక్రవారాల్లో ఈ బస్సులు సింగ్‌నగర్, ఏలూరు లాకులు, రైల్వేస్టేషన్, కె.ఆర్.మార్కెట్ అండర్ బ్రిడ్జి, వినాయకుడి గుడి, మునిసిపల్ ఆఫీస్, రాజీవ్‌గాంధీ పార్క్ మీదుగా పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లోని 43వ నెంబరు ప్లాట్‌ఫాం (అమరావతి బస్సులు బయలుదేరే ప్లాట్ ఫాం) నుంచి, నూజివీడు, విస్సన్నపేట బస్సులు 48వ ప్లాట్ ఫాం (భద్రాచలం బస్సులు బయలుదేరే ప్లాట్‌ఫాం) నుంచి నడుపుతారని తెలిపారు. రూట్ నెం.218 విజయవాడ, మైలవరం, వయా వెలగలేరు బస్సులు, 350 సర్వీసు విజయవాడ నుంచి మైలవరం వయా ఇబ్రహీంపట్నం ఆర్డనరీ బస్సులు రైల్వే స్టేషన్ నుంచి నడుస్తాయని పేర్కొన్నారు. రూట్ నెం.350 విజయవాడ నుంచి మైలవరం వయా ఇబ్రహీంపట్నం మెట్రో బస్సులు 45వ ప్లాట్‌ఫాం (తిరువూరు బస్సులు బయలుదేరే ప్లాట్‌ఫాం) నుంచి నడుస్తాయని తెలిపారు.

ఉచిత ఇసుక విధానం భేష్

● పారిశ్రామికవేత్త పెనుమత్స శ్రీనివాసరాజు


అలిపిరి గరుడ సర్కిల్ వద్ద కుటుంబ సభ్యులతో పెనుమత్స శ్రీనివాసరాజు

తిరుపతి(వైద్యం), ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం లోడింగ్, రవాణాలకు నామమాత్రంగా ఛార్జీలను తీసుకుంటూ ఉచితంగా ఇసుకను అందించడం గొప్ప విషయమని ఎస్ఎల్‌వీ గ్రూప్ అధినేత పెనుమత్స శ్రీనివాసరాజు కొనియాడారు. టీడీపీ అధికారంలో ఉన్నంత కాలం ఏటా పాదయాత్రగా తిరుమల వస్తానని మొక్కుకున్న ఆయన క్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 13న విజయవాడలో పాదయాత్ర ప్రారంభించి బుధవారం అలిపిరికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సామాన్యులకు ఇసుక అందని ద్రాక్షలా మారిందన్నారు. ఫలితంగా నిర్మాణాలు నిలిచిపోయి అభివృద్ధికి ఆటంకంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం రూ. 200 లోడింగ్, రవాణా ఛార్జీలతోనే ఇసుక అందించేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. పదిరోజుల క్రితం చేపట్టిన పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసి శ్రీవారి వద్దకు చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు.

వినూత్న ఆవిష్కరణల దిశగా ఆలోచనలు

● టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీ సత్యనారాయణమూర్తి
● విద్యార్థులకు వల్లూరుపల్లి అవార్డుల ప్రదానం




సాధించిన అవార్డులతో లలిత కుమారి, అంకెం అఖిలాదేవి

గుడ్లవల్లేరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : పాలిటెక్నిక్ విద్యార్థులు వినూత్న ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ శాఖ సెక్రటరీ జి.వి.వి సత్యనారాయణమూర్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారిచే నిర్వహిస్తున్న వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రిరావు మెమోరియల్ 17వ వార్షిక అవార్డుల ప్రదానోత్సవం బుధవారం గుడ్లవల్లేరు ఎ.ఎ.ఎన్.ఎం అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. శేషాద్రిరావు చిత్రపటం, విగ్రహానికి సత్యనారాయణమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్‌తో ఒప్పందం అతిత్వరలో కుదుర్చుకోనున్నామన్నారు. పాలిటెక్నిక్ విద్య అభివృద్ధికి వల్లూరుపల్లి వెంకట రామశేషాద్రిరావు ముఖ్యభూమిక పోషించడం, తర్వాత కాలంలో వారి కుటుంబ సభ్యులు శేషాద్రిరావు పేరుమీద మూడు అవార్డులను ప్రతిభ చూపిన విద్యార్థులకు ఏటా ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రిరావు మెమోరియల్ స్టేట్ టాపర్ అవార్డు, సెల్ఫ్ ఫైనాన్సింగ్ పాలిటెక్నిక్‌ల్లో స్టేట్ టాపర్ అవార్డులను 99.52 శాతం మార్కులు సాధించిన గుడ్లవల్లేరు ఎ.ఎ.ఎన్.ఎం అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థిని అలూరి లలిత కుమారి సొంతం చేసుకున్నారు. ఆమె రెండు బంగారు పతకాలు, రూ.పది వేల చొప్పున రెండు క్యాష్ అవార్డులు అందుకున్నారు. అలాగే స్టేట్ సెకండ్ టాపర్ అవార్డును 98.95 శాతం మార్కులు సాధించిన శ్రీ వాసవీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందమూరు విద్యార్థిని అంకెం అఖిలాదేవి కైవశం చేసుకున్నారు. బంగారు పతకం, రూ 5 వేల నగదు బహుమతులను అందుకున్నారు.

వరదలపై నిరంతర పర్యవేక్షణ

» నదీ పరివాహక ప్రాంత ప్రజల కోసం పునరావాస కేంద్రాలు
» ముంపు ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
» కలెక్టరేట్‌లో 91549 70454 నెంబర్‌తో కంట్రోల్ రూం ఏర్పాటు
» కలెక్టర్ లక్ష్మీశ


నగరంలో పర్యటించి అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, చిత్రంలో కమిషనర్ ధ్యానచంద్ర

కలెక్టరేట్/ కార్పొరేషన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలు, కృష్ణానది వరదలపై నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి నగరంలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం 6 గంటల నుంచి పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు, నిర్మలా కాన్వెంట్ రోడ్డు, గుణదల సెయింట్ జోన్స్ స్కూల్ ఈఎస్ఐ రోడ్డు, దేవీనగర్ మధ్యకట్ట తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ అధికారులకు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయితీరాజ్, మున్సిపల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లాలో రానున్న రెండు, మూడు రోజుల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పులిచింతల, మున్నేరు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల నుంచి కృష్ణాకు వరదనీరు పోటెత్తే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం సాయంత్రం నాటికి 3 లక్షల క్యూసెక్కులకు ఆపై క్రమంగా 5 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా 24 గంటలు ప్రత్యేక వరద పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో హెచ్చరికల బోర్డులను తప్పనిసరిగా పెట్టాలన్నారు. వరదకు సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరివాహక గ్రామాల ప్రజలకు మైక్, టామ్ టామ్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. 91549 70454 నెంబరుతో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. బుడమేరుకు వరదలంటూ వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. స్థానికంగా కురిసిన వర్షాల వల్ల అక్కడక్కడా నీళ్లు ఉన్నాయే తప్ప ప్రస్తుతం వరద ముప్పు లేదన్నారు. బుడమేరు రెగ్యులేటర్ వద్ద నిరంతర పర్యవేక్షణకు బృందాలను ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండలం చినలంక, పెదలంక ప్రాంతాల్లోనూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్నేరుతో పాటు పులివాగు వంటి వివిధ వాగుల్లో ప్రవాహాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణతో పాటు ముందు జాగ్రత్తగా లోతట్టు ప్రాంతాలను పునరావాస శిబిరాలతో మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కొండ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండేలా అప్రమత్తం చేయాలని సూచించారు.

39 పునరావాస కేంద్రాలు ఏర్పాటు

నగరపాలక సంస్థ పరిధిలో 39 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని నగర కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. సర్కిల్-1లో 13, సర్కిల్-2లో 19, సర్కిల్ -3లో 7 పునరావాస కేంద్రాలు ఉన్నట్టు తెలిపారు. ఎటువంటి వదంతులను నమ్మవద్దని, ఇబ్బంది వస్తే దగ్గరలోని సచివాలయాన్ని సంప్రదించాలని సూచించారు. జోనల్ కమిషనర్ కె.షమ్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీ చిన్ని



వన్‌టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల నుంచి కృష్ణానదికి వరద నీరు వస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సూచించారు. బుధవారం ఆయన కలెక్టర్ లక్ష్మీశ, మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్రతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. కృష్ణానదీ పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని చెప్పారు. ఆయా కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, మందులు వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. వాగులు పొంగే ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు పెట్టాలని సూచించారు. నదిలో చేపల వేటకు వెళ్లకుండా మత్స్యకార గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. వెలగలేరు రెగ్యులేటర్ వద్ద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేలా ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ శివనాథ్ సూచించారు.

ఉధృతంగా బుడమేరు ప్రవాహం


గుణదల వద్ద బుడమేరు వంతెనపై నీరు

గుణదల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బుడమేరు వరద బుధవారం ఉదయం నుంచి గుణదల వంతెనపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో స్థానికుల్లో వణుకు మొదలైంది. నగరపాలకసంస్థ అధికారులు స్పందించి బుడమేరు వంతెన వద్ద నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేసేందుకు రెండు జేసీబీలను ఏర్పాటు చేశారు. పైనుంచి భారీగా కొట్టుకొస్తున్న గుర్రపు డెక్కను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. బుడమేరు కాల్వ ఏక్షణాన్నైనా మరో మారు ఊరుమీద పడుతుందేమోనన్న భయంతో ప్రశాంత్‌కాలనీ, షిర్డీసాయినగర్, ఆదర్శకాలనీ వాసుల్లో కొంతమంది ఇప్పటికే వారి కార్లను ఇతర ప్రాంతాలకు తరలించేసుకున్నారు. బుడమేరు వంతెన దగ్గర్లో పాఠశాలలు ఉన్నాయి. పిల్లలు వంతెన దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వాహన రాకపోకలు జరపనీయకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు.

పులివాగుకు పోటెత్తిన వరద


జి.కొండూరులో రాత్రి 10.30 గంటలకు ఉధృతంగా ప్రవహిస్తున్న పులివాగ

జి.కొండూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జి.కొండూరులోని పులివాగుకు వరద పోటెత్తింది. వంతెనకు ఆనుకొని వెళుతుంది. రాత్రి కూడా ఇలానే ఆగకుండా వర్షం పడితే పులివాగు వంతెనపై నుంచి ప్రవహించే అవకాశం ఉంది. దీంతో ఇబ్రహీంపట్నం - ఛత్తీస్‌గఢ్ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఇదే రూట్‌లో కుంటముక్కల వద్ద కొండవాగు, మైలవరం వద్ద మరో కొండవాగు, రెడ్డిగూడెం నుంచి కోతుల వాగులకు వరద పోటెత్తడంతో బుడమేరుకు భారీగా వరద వచ్చి చేరుతుంది. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్దకు బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో సుమారు 6 వేల క్యూసెక్కుల వరద నీరు చేరింది. దాన్ని బీడీసీ ద్వారా కృష్ణానదిలోకి మళ్లిస్తున్నారు.

మహిళా సంఘం సమావేశం రసాభాస

» ఆరోపణల నేపథ్యంలో కరస్పాండెంట్ రామదుర్గ తొలగింపు
» సమావేశంలో ఉన్న సభ్యులపై బయట వ్యక్తుల దాడి
» విరిగిన ఫర్నీచర్, షామియానా
» నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక


సమావేశం వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న కుర్చీలు

గుడివాడ, అగస్టు 13(ఆంధ్రజ్యోతి): గుడివాడ మహిళా సంఘం సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. ఇటీవల అవినీతి ఆరోపణల నేపథ్యంతో కరస్పాండెంట్ పొట్లూరి వెంకటరత్న రామదుర్గను మహిళా సంఘం బోర్డు సభ్యులు ఏకగ్రీవ తీర్మానంతో పదవి నుంచి తొలగించారు. బోర్డు సభ్యులు కానీ వారు సమావేశానికి వచ్చి షామియానా, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. డ్రైవర్‌పై దాడి చేశారని బోర్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసుల సమక్షంలోనే మహిళా సంఘం సభ్యులపై దాడి జరిగినా ప్రేక్షకపాత్ర వహించడం పలు అనుమానాలు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే... స్థానిక గౌరీశంకరపురంలోని మాంటిస్సోరి ప్రాథమిక పాఠశాలలో బుధవారం గుడివాడ మహిళా సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. దీనిలో 279 మంది సభ్యులుగా ఉన్నారు. మహిళా సంఘం సభ్యులు హాజరై సమావేశం ముగింపు దశకు చేరుకుంది. సమావేశానికి సెక్యూరిటీ కావాలని మహిళ సంఘం సభ్యులు కోరడంతో ఇద్దరు కానిస్టేబుళ్లను పాఠశాల వద్ద పహరా పెట్టారు. ఆకస్మాత్తుగా సంఘం సభ్యులు కానీ కొందరు మహిళలు పాఠశాల గేట్లు తోసుకుంటూ సమావేశంలో చొరబడ్డారు. ఒక్కసారిగా మహిళ సంఘం సభ్యులపై దాడికి ఉపక్రమించారు. దీంతో బోర్డు సభ్యులు హతాశులయ్యారు. కుర్చీలు గాలికి విసిరేస్తూ, షామియానాలను లాగేస్తూ నానా రభసా చేశారు. తీర్మానాలను రాసుకునే మినిట్స్ పుస్తకాన్ని చింపి విసిరేశారు. అడ్డు వచ్చిన డ్రైవర్‌పై దాడి చేశారని బోర్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇటీవల పలు ఆరోపణలు రావడంతో కరస్పాండెంట్ పొట్లూరి వెంకటరత్న రామదుర్గను మహిళా సంఘం సభ్యులు ఏకగ్రీవంగా తొలగిస్తూ తీర్మానం చేశారు. మాజీ కరస్పాండెంట్ రామదుర్గ కొంత మంది మహిళలను కావాలనే సర్వసభ్య సమావేశానికి పంపి దాడిచేయించారని సంఘం బోర్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. కళ్ల ముందే ఇంత తతంగం జరుగుతున్నా ఘటనా స్థలంలోనే ఉన్న పోలీసులు పట్టించుకోలేదు. దాడికి పాల్పడుతున్న వారిని నిలువరించే ప్రయత్నాలు చేయలేదు.

పోలీస్‌స్టేషన్‌లో బోర్డు సభ్యుల ఫిర్యాదు

తమపై దాడిచేసి, తీర్మానాల పుస్తకాన్ని చించేసి, బూతులు తిడుతూ నానా వీరంగం సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మహిళా సంఘం బోర్డు సభ్యులు వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించారు. రెండో వర్గం కూడా కేసు పెట్టేందుకు వస్తున్నారని, కమిటీ ఎన్నికలు నిర్వహించుకుంటే సమస్య తీరిపోతుందంటూ పోలీస్ అధికారి తమకు ఉచిత సలహా ఇచ్చినట్లు మహిళా సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదును స్వీకరించేందుకు పోలీసులు నిరాకరించినట్లు మహిళా సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఎటువంటి కేసు నమోదు కాలేదు.

నీట మునిగిన గుడివాడ బస్టాండ్



గుడివాడ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గుడివాడలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి బస్టాండ్ నీట మునిగింది. బస్టాండ్ నుంచి కోతిబొమ్మ సెంటర్‌కు వెళ్లే రహదారిలో వర్షపునీరు నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైల్వే ఫ్లైఓవర్ పనులు జరుగుతుండటంతో వర్షపు నీరు పారుదల కాక రహదారిపై చేరింది. పట్టణంలోని శివారు ప్రాంతాల్లో రహదారులపై నీరు నిలిచింది. గుడివాడ మండలం మల్లాయిపాలెం శివారు జగనన్న కాలనీలో ఖాళీ ప్లాట్‌ల మధ్య నీరు నిలిచిపోయింది.


సభలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, చిత్రంలో వ్యవసాయ మిషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల తదితరులు

జగన్‌కు రైతులు తగిన బుద్ధి చెప్పారు

● వ్యవసాయాన్ని పండుగ చేసి చూపిస్తాం
● రైతుల కృతజ్ఞత సభలో మంత్రి రవీంద్ర
● 250 ట్రాక్టర్లతో రైతుల ర్యాలీ

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పట్టిసీమను ఆనాడు అవహేళన చేసిన జగన్‌రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెప్పారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అన్నదాత సుఖీభవ నగదు రైతుల ఖాతాల్లో పడిన సందర్భంగా ఎస్ఎన్‌గొల్లపాలెం నుంచి మచిలీపట్నం మార్కెట్‌యార్డు వరకు 250 ట్రాక్టర్లతో రైతులు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డులో జరిగిన బహిరంగ సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. పట్టిసీమ వల్ల కృష్ణాజిల్లాకు సాగు, తాగునీరు అందుతోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్రప్రభుత్వం రూ.6వేలు ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం రూ.14వేలు కలిపి మొత్తం రూ.20వేలు అందిస్తున్నామన్నారు. వ్యవసాయమిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు, పురుగుమందులు తక్కువ వాడాలన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుత కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్‌యార్డు చైర్మన్ కుంచేనాని, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిచ్చేశ్వరరావు, జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, బిజెపి మండల అధ్యక్షుడు రామారావు పాల్గొన్నారు.

గన్నవరాన్ని ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలి

● ఎన్టీఆర్, కృష్ణా జిల్లా పేర్లను పరస్పరం మార్చాలి
● మంత్రి సత్యకుమార్‌కు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ విజ్ఞప్తి



మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఎన్టీఆర్ జిల్లాలో గన్నవరాన్ని విలీనం చేయాలని ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ప్రతిపాదనలు అందజేశారు. బుధవారం నగరంలో ఎన్టీఆర్ జిల్లా రివ్యూ సమావేశానికి యార్లగడ్డ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జిల్లా పునర్విభజనకు సంబంధించిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జీఓఎం)లో సత్యకుమార్ యాదవ్ కూడా ఉన్నారు. ఈ క్రమంలో డీఆర్‌సీలోనే యార్లగడ్డ తన ప్రతిపాదనలు అందించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజనలో గన్నవరాన్ని అశాస్త్రీయంగా కృష్ణా జిల్లాలో కలిపారని తెలిపారు. విజయవాడ రూరల్ మండలం రెండు జిల్లాల పరిధిలో ఉందని చెప్పారు. గన్నవరం మండలాన్ని విజయవాడలో ప్రధానంగా కలపాలని కోరారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం కూడా గన్నవరంలోనే ఉంది కాబట్టి.. గందరగోళంగా ఉందని తెలిపారు. సాధ్యాసాధ్యాలను బట్టి బాపులపాడు, ఉంగుటూరు మండలాలను కూడా విజయవాడలో విలీనం చేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల పేర్లను పరస్పరం మార్చాలని ఎమ్మెల్యే యార్లగడ్డ మరో ప్రతిపాదన చేశారు. ఎన్టీఆర్ పుట్టిన నిమ్మకూరు కృష్ణాజిల్లాలో ఉందని తెలిపారు.

● నందిగామ నియోజకవర్గంలో వీరులపాడు మండల కేంద్రంగా ఉన్న జుజ్జూరు స్థానంలో వీరులపాడునే కొనసాగించాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు.

'ఉపాధి' పెండింగ్ నిధులు రూ.160 కోట్లు మంజూరు

విజయవాడ సిటీ, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో 2014-19 మధ్య కాలంలో నిలిచిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్ఆర్ఈజీఎస్) నిధులను కేంద్రం తాజాగా మంజూరు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆరేపల్లి రాము తెలిపారు. ఐదేళ్లలో జిల్లాలోని 16 మండలాల్లో ఉన్న 273 గ్రామ పంచాయతీల్లో ఈ పథకం ద్వారా సీసీ రోడ్లు, డ్రెయిన్‌లు, ఉద్యాన పంటల సాగు, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ల నిర్మాణం చేసినట్లు చెప్పారు.

బాన్‌బ్లాక్ టెక్నాలజీ కంపెనీ ప్రారంభం


ప్రారంభిస్తున్న సీఈవో గోవింద రాజన్

గన్నవరం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కేసరపల్లి ఏపీఐఐసీ- ఏస్ అర్బన్ హైటెక్ సిటీలోని మేథ టవర్ ఒకటవ అంతస్తులో బాన్‌బ్లాక్ టెక్నాలజీస్ సంస్థను బుధవారం ఆ సంస్థ సీఈవో సౌరి గోవిందరాజన్ ప్రారంభించారు. ఈ కంపెనీ ద్వారా సుమారు 300 ఉద్యోగాలు అందించనున్నట్లు తెలిపారు. బాన్‌బ్లాక్ కంపెనీ ఫార్మా, హెల్త్, ఆటోమేటివ్, రిటైల్, ఆహార రంగాల్లో సేవలందించనున్నట్లు చెప్పారు. త్వరలోనే బాన్‌బ్లాక్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సైతం ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అమెరికాలో వేగంగా వృద్ధి సాధిస్తున్న బాన్‌బ్లాక్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ విస్తరించడం గర్వంగా ఉందన్నారు. సంస్థ ఏర్పాటులో ప్రభుత్వ సహకారం, ప్రోత్సాహం మరువ లేనివన్నారు. ఈ కంపెనీ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్, ఐఓటీ ప్రాజెక్టుల విషయంలో కస్టమర్లకు సంతృప్తికర సేవలందిస్తామన్నారు. స్త్రీ శక్తి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్ట్ 15న ప్రారంభిస్తున్న సందర్భంగా బాన్‌బ్లాక్ టెక్నాలజీస్ రూపొందించిన 'స్మార్ట్ బస్ ఐవోటీ డివైజ్'ను పైలెట్ ప్రాజెక్టు కింద ఆర్టీసీ బస్సుల్లో అమరుస్తున్నట్లు సీఈవో వెల్లడించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	232
చికెన్ స్కిన్‌లెస్	242



నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 500

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

గుడివాడ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఎరువుల షాపుల యజమానులు ఎక్కువ ధరలకు రైతులకు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ ఎస్.కవిత అన్నారు. బుధవారం గుడివాడలో ఉన్న ఎరువుల షాపులను తనిఖీ చేశారు. స్టాక్ ఎంత ఉన్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఎరువుల షాపుల యజమానులు యూరియాకు బదులు వేరొక మందులు అమ్మవద్దని, యూరియా అందరికీ అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఏవో బి.అనంతలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల షాపుల్లో రికార్డులను పరిశీలిస్తున్న ఏడీఏ కవిత



నార్సువల్లూరు పీఏసీఎస్ వద్ద పోలీసు బందోబస్తు మధ్య రైతులకు యూరియా పంపిణీ

యూరియా కోసం తప్పని తిప్పలు

పమిడిముక్కల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : యూరియా కోసం గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద రైతు పడిగాపులు పడుతూ కష్టాలు పడుతున్నారు. సంఘాలలో రైతులకు సరిపడా యూరియా లేకపోవడంతో పలుచోట్ల ఒక్కొక్కరికి ఒక బస్తాచొప్పున సర్దుబాటు చేస్తూ సంఘాల కార్యదర్శులు, సిబ్బంది తంటాలు పడుతున్నారు. హనుమంతపురం సంఘం పరిధిలో వేల్పూరు, ఐనంపూడి, ముళ్లపూడి గ్రామాలు ఉండగా మంగళవారం 10 టన్నుల యూరియా రావడంతో బుధవారం ఒక్కొక్కరికి ఒక బస్తాచొప్పున ఇచ్చి సంఘం ఛైర్మన్ రామాంజనేయ ప్రసాద్, డైరెక్టర్లు సర్దిచెప్పారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన తరువాత ఇప్పటివరకు 20 టన్నులు మాత్రమే వచ్చిందని మరో 20 టన్నుల యూరియా అవసరం ఉంటుందని ఛైర్మన్ తెలిపారు.

తోట్లవల్లూరు : తోట్లవల్లూరులోని నార్సువల్లూరు పీఏసీఎస్ వద్ద బుధవారం పోలీసు బందోబస్తు మధ్య రైతులకు యూరియా పంపిణీ జరిగింది. ఒక్కో రైతుకి ఒక్క కట్ట చొప్పున విక్రయించారు.

పామర్రు: రైతులకు అందుబాటులో లేకుండా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని పామర్రు వ్యవసాయ సహాయక సంచాలకురాలు బి.స్వర్ణలత డీలర్లను హెచ్చరించారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో బుధవారం ఎరువుల దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. విక్రయాల్లో రైతులనుంచి ఫిర్యాదులొస్తే సహించేదిలేదన్నారు. రైతులకు అవసరంలేకుండా లింకు ఎరువులను అంటగట్టవద్దని సూచించారు. మండల వ్యవసాయాధికారిణి వి.శివనాగరాణి, పలువురు దుకాణాదారులు పాల్గొన్నారు.

వెండి ఆభరణాల బహూకరణ

పామర్రు: పామర్రులో వేంచేసియున్న హరిహర పుత్రుడు అయప్పస్వామి దేవస్థానంలోని మూలవిరాట్‌కు అలంకరణ నిమిత్తం స్థానిక బెస్ట్ క్లాత్ షోరూమ్ అధినేత ముప్పిడిబాబు పార్థసారథి బసవ కుమారి దంపతులు, వారి కుటుంబసభ్యులు బుధవారం రూ.32వేల విలువగల 300గ్రాముల వెండి ఆభరణాలను బహూకరించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు లంకా భీష్మ కుమార్, ఆలయనిర్వాహకులు, పాల్గొన్నారు.

గుడివాడ బస్టాండ్‌ను అభివృద్ధి చేస్తా

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి) : అత్యవసరంగా గుడివాడ బస్టాండ్‌ను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్, డ్రెయిన్లను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. భారీ వర్షానికి మునిగిన బస్టాండ్ దుస్థితిని ఆర్టీసీ రాష్ట్ర ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుకు ఎమ్మెల్యే వెనిగండ్ల వీడియోకాల్ ద్వారా చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి సామర్థ్యానికి అనుగుణంగా డ్రెయిన్లలో నీరు ప్రవహిస్తూ ఉండటంతో పట్టణంలో పలుచోట్ల రహదారులు మునక వేయలేదన్నారు. వర్షం కురిస్తే బస్టాండ్ గుర్తుకు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్లు పెట్టి వర్షపు నీరు బయటకు తోడుతున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి బస్టాండ్‌ను నిర్మించకుండా డిపో పేరుతో మట్టిదిబ్బలను పోసిందన్నారు. బస్టాండ్ దుస్థితిని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, ఆర్టీసీ రాష్ట్ర ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు దృష్టికి తీసుకువెళ్లి ప్రయాణికుల కష్టాలను వివరించానన్నారు. బస్సుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక పరిష్కారానికి ముందుగానే ప్లాట్‌ఫామ్‌లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. స్థానిక కోతిబొమ్మ సెంటర్ వద్దగల డ్రెయినేజీని ఆయన పరిశీలించారు. చంద్రయ్య కాలువ వరకు అడ్డంకులను తొలగించేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ శాయన పుష్పావతి, మున్సిపల్ ఎఈ ప్రసాద్, డీఈ సతీష్, డిపో మేనేజర్ రాజేష్, టూటౌన్ సీఐ హనీష్, టీడీపీ నాయకులు జగన్మోహనరావు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్టాండ్ వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ : నియోజకవర్గంలో రైతులకు యూరియా సరఫరాలో వివక్ష చూపితే సహించేది లేదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హెచ్చరించారు. బుధవారం స్థానిక ప్రజావేదికలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతుల ప్రయోజనాలే తనకు ముఖ్యమన్నారు. రైతాంగం పట్ల చిన్నచూపు చూస్తే సహించబోనని, రైతాంగ అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా కావాల్సిందేనని స్పష్టం చేశారు. గుడివాడలో యూరియా కొరత లేకుండా సరఫరాచేయాలని వ్యవసాయ శాఖ జె.డిని ఫోన్‌లో ఎమ్మెల్యే కోరారు. నిష్పత్తి ప్రకారం సరిపడా యూరియా సరఫరా కాకపోవడానికి కారణాలపై అధికారులను ఆరాతీశారు. వ్యవసాయశాఖ ఏడీఏ కవిత, ఏవోలు అనంతలక్ష్మీ, సునీల్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతోనే అధిక దిగుబడులు

పామర్రు, ఆగస్టు13 (ఆంధ్రజ్యోతి): రైతులు సాగులో ఆధునిక పద్ధతులను అవలంబించడం వల్ల అధిక దిగుబడులను పొందవచ్చని జిల్లా సమగ్ర వ్యవసాయ సమన్వయకర్త కె.జ్యోతి రమణి అన్నారు. కొండిపర్రు, రిమ్మనపూడి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడీఏ స్వర్ణలత, ఏవో వి.శివనాగరాణి పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐడీకార్డులు

గుడివాడ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేస్తుందని టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ గుత్తా శివరామకృష్ణ అన్నారు. బొమ్ములూరు యూపీ పాఠశాలలో విద్యార్థులకు ఐడీకార్డులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయుడు మనోహర్ తండ్రి రాజారావు జ్ఞాపకార్థం విద్యార్థులకు చక్కగా ఐడీకార్డులు తయారు చేసి మాజీ ఎంపీపీ చేతులమీదుగా పంపిణీ చేశారు. విద్యా కమిటీ ఛైర్మన్ యు.రమేష్, ప్రధానోపాధ్యాయులు వినోద్‌బాబు, త్రివేణి పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాస పరిమళం కార్యక్రమం

గుడ్లవల్లేరు : వ్యక్తి జీవితంలో వికసించడానికి సంగీత,సాహిత్యాలు శక్తివంతమైన సాధనాలని విజయవాడ జీవీఆర్ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల గాత్ర ఉపన్యాసకులు కందుల లక్ష్మీనరసమ్మ అన్నారు. శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సినీ సంగీతంలో వ్యక్తిత్వ వికాస పరిమళం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కరుణకుమార్, పి.కోదండరామారావు పాల్గొన్నారు.

నీటమునిగిన వరి పొలాలు .. ఆందోళనలో రైతులు

పెదపారుపూడి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పెదపారుపూడిలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి పంటలు నీటమునిగి నాటు వేసిన పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ఈ పొలాలకు సంబంధించి నీరు బయటకు పోయే పంట బోదెకు ఉన్న ఆక్రమణలు తొలగించాలంటూ గ్రామానికి చెందిన జాజుల సుబ్రహ్మణ్యం ఈ బోదెపై తూములు వేసి రహదారిగా వినియోగిస్తున్నారు. నీరు బయటకు పోవటం లేదని గత నెలలో పి.వరప్రసాద్‌తోపాటు పలువురు రైతులు తహసీల్దార్ బి.శ్రీను నాయక్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ ఈ ఆక్రమణలు తొలగించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శికి గత నెల 21వ తేదీన లిఖితపూర్వకంగా తెలిపారు. ఈ ఆక్రమణల కారణంగా సర్వే నెంబర్లు 195, 196, 245, 258, 259లలో గల భూములు ముంపునకు గురవుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. దీనిపై పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ జీవో నెంబర్ 188/21.07.2011 ప్రకారం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పంచాయతీ కార్యదర్శిని ఆ లేఖలో తహసీల్దార్ కోరారు. అయితే పంచాయతీ కార్యదర్శి నేటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవటం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాజీ సర్పంచ్ గారపాటి వీర నాగబాబురావు, రైతులు వెనిగళ్ల వెంకటేశ్వరరావు, గుమ్మడి సుబ్బారావు తదితరులు నీటమునిగిన తమ పొలాల వద్ద నిలబడి ఆందోళన చేశారు.



నీటమునిగిన వరిపొలాల వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

పమిడిముక్కల: మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కాల్వలు పొలాలు ఏకమై వరినాట్లు మునిగిపోయాయి. కపిలేశ్వరపురం, మంటాడ, గురజాడ, గోపువానిపాలెం తదితర గ్రామాల్లో పొలాల్లో నీరునిలిచింది.

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులో గత రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా .పోలిమెట్ల, శేరికల్వపూడి గ్రామాల్లో కొన్ని ప్రాంతాల్లో వరిచేలు నీటమునిగాయి. ఐనంపూడి మురుగు కాల్వలో గుర్రపుడెక్క పేరుకుపోయిన కారణంగా వర్షానికి చేలో పడిన నీరు దిగకపోవడంతో చేలు నీటమునిగాయి.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

● వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్

గుడివాడ, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి) : మాదకద్రవ్యాల వల్ల విద్యార్థుల జీవితాలు నాశనమవుతాయని, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నషముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆదిత్య డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలను వ్యతిరేకించే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్పీ ధీరజ్ వినీల్ ఆదేశాల మేరకు కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగంతో వచ్చే నష్టాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, శక్తి టీమ్ సభ్యులు శిరీష తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి : మొవ్వ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ పీఎం మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పొగాకు ఉత్పత్తులు, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలతో ఆరోగ్యాలను చెడగొట్టుకోవద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలు వద్దు ఆరోగ్యమే ముద్దు నినాదాలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఐసీడీఎస్ సీడీపీవో ఎస్.ప్రసన్న విశ్వనాథ్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శ్రీదేవి, మొవ్వ సెక్టార్ సూపర్‌వైజర్ రత్నమాల, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న వన్‌టౌన్ సీఐ శ్రీనివాస్

తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ అవగాహన నిర్వహించారు. దేశాన్ని మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దుతాను అంటు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు కోకిలారాణి, విజయకుమారి, పార్వతి, మణి, శిరీషా, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

● మాజీ మంత్రి పీతల సుజాత

పామర్రు, ఆగస్టు13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంద్వారా మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యాశిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబనతో సమాజంలో ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ ఛైర్‌పర్సన్, మాజీమంత్రి పీతల సుజాత పేర్కొన్నారు. నిమ్మకూరులో మహిళలకు అందిస్తున్న ఉపాధి వృత్తి కోర్సుల గురించి క్షుణంగా పరిశీలించారు. అనంతరం ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నవభారత్ నిర్మాణసాధనలో భాగంగా విశ్వకర్మ పథకం ద్వారా శిక్షణ ముగించుకున్న మహిళలకు సర్టిఫికెట్లను సుజాత చేతుల మీదగా అందజేశారు. అనంతరం నిమ్మకూరు గ్రామ సర్పంచ్ తనయుడు నిదీష్(10) అచూకి లభ్యంకాక ఆందోళనతో ఎదురు చూస్తున్న గ్రామ సర్పంచ్ పడమటి దుర్గాశ్రీనివాసరావు గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తౌలుత గ్రామంలోని దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్, బసవతారకం దంపతుల విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంస్థ ఈడీ సి.భానుశ్రీ, గ్రామ సర్పంచ్ దుర్గా శ్రీనివాసరావు, కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమీటి వైస్ ఛైర్మన్ వల్లూరిపల్లి గణేష్, టీడీపీ మండల అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, ప్రాంగణం మేనేజరు జుబేధా పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న పీతల సుజాత

బెయిలీ వంతెనకు మరమ్మతులు చేపట్టండి

● ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

కూచిపూడి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): చినముత్తేవిలో గత రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన తాత్కాలిక వంతెన (బెయిలీ బ్రిడ్జి) మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని ఆర్అండ్‌బీ శాఖ అధికారులను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆదేశించారు. ఈ వంతెనపై ఉన్న ప్లాట్ ఫామ్ రేకులు పూర్తిగా శిథిలావస్థకు చేరి వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, దెబ్బతిన్న రేకులను వెంటనే తొలగించాలని కోరారు. గ్రామస్థులతో కలసి ఎమ్మెల్యే వంతెనను పరిశీలించి, వివరాలు సేకరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఈ వంతెన నాణ్యతా ప్రమాణాలు లేకుండా నిర్మాణ పనులు చేపట్టారని గ్రామస్థులు ఈ సందర్భంగా తెలిపారు. ఒకటి, రెండ్రోజుల్లో మరమ్మతు పనులు చేపడతామని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాస్, యార్లగడ్డ శ్రీనివాసరావు, కొమ్ము అర్జునరావు, భోగాది నాగేశ్వరరావు, పోతుల శ్రీనివాస్, పోతుల నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.



దెబ్బతిన్న బెయిలీ బ్రిడ్జిని గ్రామస్థులతో కలసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

ఒకటో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గుడివాడ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గుడివాడ మండలంలో విద్యాహక్కు చట్టం అనుసరించి ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ఎంఈవో-2 బాలాజీ బుధవారం తెలిపారు. 1వ తరగతి విద్యార్థులు ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో పేద, బడుగు, బలహీనవర్గాల వారికి 25 శాతం సీట్లు ఉంటాయన్నారు. అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



GOLD FINANCE

బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-209467

లీజుకు

జి.కొండూరు మండలం, కట్టుబడిపాలెం ప్రక్కన, కవులూరి వెళ్లే దారిలో రన్నింగ్‌లో ఉన్న పార్కింగ్ టైల్స్ తయారుచేయుటకు లీజుకు ఇవ్వబడును. సంప్ర: 98664 93675
AJB-235613

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి



రూ॥ 220/-
కలర్ 30% EXTRA

మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331. మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609

మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

నులిపురుగుల నివారణే ధ్యేయం

గుడివాడ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బాలబాలికలకు 1 నుంచి 19 సంవత్సరాల విద్యార్థులు స్కూల్ బయట పిల్లలందరికీ రోగ నిరోధక శక్తి పెరగటానికి నులిపురుగుల నివారణ మందులు వేస్తున్నట్లు మోటూరు ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ దీప్తి అన్నారు. బుధవారం మోటూరు ఉన్నత పాఠశాలలో రెండవరోజు నులిపురుగు నివారణ మందులు వేశారు. పౌష్టిహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆమె కోరారు. ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

● డాక్టర్ కొల్లు రవీంద్ర

గుడివాడ, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి) : ఇంజనీరింగ్ విద్యార్థులు భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జేఎన్‌టీయూ కాకినాడ ఐక్యూఏసీ డైరెక్టర్, అధ్యాపకుడు డాక్టర్ కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు. గురువారం స్థానిక ఏఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల శిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ కాలానుగుణంగా విద్యార్థులు నూతన నైపుణ్యాలను నేర్చుకుంటూ స్వయం వెబ్‌సైట్ ద్వారా ఐఐటీ/ఎన్ఐటీ ప్రొఫెసర్ల తరగతులను విని నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామారావు, కళాశాల పాలకవర్గ కార్యదర్శి కె.ఎస్ అప్పారావు, కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఎల్ఆర్‌కె ప్రసాద్, కోశాధికారి పర్వతనేని కృష్ణప్రసాద్, ఏఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్ కుమార్, ఇంజనీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులు , తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్ర

పాములపాడు పీఏసీఎస్ ఛైర్మన్‌గా వెంకట కృష్ణ నియామకం

పెదపారుపూడి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పాములపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి త్రీమెన్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సూచనల మేరకు ఛైర్మన్‌గా కాటూరి నాగ వెంకట కృష్ణ, సభ్యులుగా చిలకూరి శివ శంకరరావు, దూళ్ల శంకరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వెంకట కృష్ణ మాట్లాడుతూ తన నియామకానికి సూచనలు అందించిన ఎమ్మెల్యే కుమార్ రాజా, మండల అధ్యక్షులు రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి రాంబాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

చినలింగాల పీఏసీఎస్ అధ్యక్షుడిగా భవానీ ప్రసాద్

నందివాడ: చినలింగాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడిగా కొలకలేటి భవానీ ప్రసాద్ బుధవారం ప్రమాణ స్వీకారం బ్యాంక్ సెక్రటరీ శివగోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఛైర్మన్ కొలకలేటి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తనపై నమ్మకంతో చినలింగాల సహకార సంఘం బాధ్యతలను అప్పగించారని తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంక్ డైరెక్టర్లు కలింగి శ్రీమన్నారాయణ, చింటా నారాయణమ్మ, ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ సర్పంచ్ చినరాంబాబు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయజెండా ఎగరాలి

గుడివాడ రూరల్: హర్ ఘర్ తిరంగా రన్‌పై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విష్ణుప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో జి.శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, కార్యదర్శులు ప్రతిజ్ఞ చేశారు. ఆగస్టు 15న ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఉండేలా చూస్తామన్నారు.

పెదపారుపూడి : హర్ ఘర్ తిరంగా ర్యాలీ పెదపారుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు, బీజేపీ నాయకులు బుధవారం నిర్వహించారు. తహసీల్దార్ శ్రీను నాయక్, కార్యదర్శి ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే .. అధోగతే..

● అధ్వాన రహదారులతో తప్పని తిప్పలు



ధ్వంసమైన కూచిపూడి - బార్లపూడి రహదారి

కూచిపూడి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు ప్రధాన రహదారులు నరక కూపంగా మారాయి. వర్షం వస్తే ఎక్కడ గొయ్యి ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. వాహనచోదకులు, పాదచారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. కనీస మరమ్మతులకు ఈ రహదారులు నోచుకోకపోవటంతో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. మొవ్వ, కూచిపూడి, బస్టాండ్ ప్రాంతాలు కొద్దిపాటి వర్షానికే జలమయమవుతున్నాయి. రహదారులు కనిపించనంతగా వర్షపు నీటితో మునిగిపోతున్నాయి. కూచిపూడి నుంచి బార్లపూడి వెళ్లే రహదారి అడుగడుగునా గోతులే. రహదారుల కన్నా గోతులు ఎక్కువ కనిపిస్తున్నాయి. కూచిపూడి నుంచి మొవ్వ వెళ్లే రహదారి ప్రధానంగా మొవ్వ బస్టాండ్ ఎదురుగా ఉన్న రహదారి పెద్ద పెద్ద గుంతలతో భయానకరంగా ఉన్నాయి. మొవ్వ నుంచి కొండవరం మీదుగా పెదముత్తేవి వెళ్లే ప్రధాన రహదారి కారకంపాడు నుంచి కొండవరం వెళ్లే రహదారి, అయ్యంకి నుంచి పెదసనగల్లు వెళ్లే ప్రధాన రహదారులన్ని అస్తవ్యస్థంగా గుంతలకు నిలయంగా మారాయి. రహదారుల నిర్మాణ పరిస్థితి దేవుడెరుగు కనీసం మరమ్మతులు చేయించండి మహాప్రభో అంటూ గ్రామాల ప్రజలు వాపోతున్నారు.



మొవ్వ బస్టాండ్ ఎదురుగా రహదారి దుస్థితి



విజయవాడ : అలంకార్	మచిలీపట్నం : రేవతి
విజయవాడ : స్వర్ణమల్టీప్లెక్స్	మచిలీపట్నం : సిరికృష్ణ
విజయవాడ : జి3 రాజ్ యువరాజ్	మచిలీపట్నం : వరం PVR INOX
విజయవాడ : ఊర్వశి INOX	గుడివాడ : ABR సినిమాస్
ఎంజిరోడ్ : లైలా INOX	గుడివాడ : మిని భాస్కర్
లబ్బీపేట : పీవీపి సినీపోలీస్	కైకలూరు : జి3 విజయలక్ష్మి
లబ్బీపేట : పివిఆర్‌సినిమాస్	బంటుమిల్లి : శ్రీదుర్గామహల్
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	లక్ష్మీపురం : అంజనాసినీమ్యాక్స్
పటమట : LEPL INOX	మానికొండ : వెంకటేశ్వర
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	గన్నవరం : శాంతి
వన్‌టౌన్ : సాయిరామ్ స్క్రీన్స్	తేలప్రోలు : రామ్‌గోపాల్
భవానీపురం : స్వాతి	హనుమాన్‌జంక్షన్ : కె.ఎస్.టాకీస్
పాయకాపురం : తారాస్క్రీన్స్	నూజివీడు : ద్వారకకాంప్లెక్స్
పాయకాపురం : రవీంద్రసినిమాస్	నూజివీడు : సత్యనారాయణ
గుణదల : రామ్ సినిమాస్	ఆగిరిపల్లి : అనుడీలక్స్
కానూరు : శ్రీవిజయలక్ష్మి	ఇబ్రహీంపట్నం : బాలాజీపికాడిలీయా
పోరంకి : బాలాజీసినివిల్లా	కొండపల్లి : శివకృష్ణ
కంకిపాడు : శ్రీవిజయలక్ష్మి	కంచికచర్ల : పివిఆర్‌సినీప్లెక్స్
ఉయ్యూరు : దీపక్‌మహల్	నందిగామ : విజయ
చల్లపల్లి : సాగర్	జగ్గయ్యపేట : శ్రీఅలంకార్ సినిమాస్
పామర్రు : శివరామ్	మైలవరం : నారాయణ
అవనిగడ్డ : వెంకటేశ్వర	తిరువూరు : వెంకటేశ్వర
కోడూరు : శ్రీలక్ష్మీటాకీస్	విస్సన్నపేట : శ్రీరామ్

BHARATHI ENTERPRISES
thr ANNAPURNA STUDIOS (P) LTD release

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్)
కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

మచిలీపట్నం

• మచిలీపట్నం • పెడన • అవనిగడ్డ

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	232
చికెన్ స్కిన్‌లెస్	242

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 505

అన్న క్యాంటీన్‌కు రూ.1.74 లక్షల విరాళం


మంత్రి కొల్లు రవీంద్రకు చెక్కు అందిస్తున్న డాక్టర్ ధన్వంతరీ ఆచార్య

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): నిరుపేదల కడుపు నింపే అన్న క్యాంటీన్ నిర్వహణకు పీ-4 కార్యక్రమం కింద దాతలు ముందుకు రావాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మూడు స్తంభాల సెంటర్‌లో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ.లక్ష రూపాయలు, ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌కు రూ.74,340 చెక్కులను మంత్రికి డాక్టర్ ధన్వంతరీ ఆచార్య బుధవారం అందజేశారు.

మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రాధాన్యం


పోలీసు అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ గంగాధరరావు

మచిలీపట్నం క్రైమ్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని ఎస్పీ ఆర్.గంగాధరరావు పేర్కొన్నారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా పోలీసులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

పద్మావతి డిగ్రీ కళాశాలలో అవగాహన

మచిలీపట్నం టౌన్: మాదక ద్రవ్యాల వినియోగం వల్ల అనర్థాలు కలుగుతాయని, దుష్ఫలితాలను ప్రజలకు విద్యార్థులు తెలియజేయాలని ఎక్సైజ్‌శాఖ జిల్లా అధికారి జి.గంగాధరరావు సూచించారు. పద్మావతి డిగ్రీ కళాశాలలో బుధవారం నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు గంగాధరరావు అవగాహన కల్పించారు. చిలకలపూడి పోలీస్‌స్టేషన్ ట్రైనీ సబ్ ఇన్‌స్పెక్టర్ వేమన చందన, ప్రిన్సిపాల్ టి.అన్నపూర్ణ, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ భార్గవ్, ఆకూరి శ్వేత పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ

బంటుమిల్లి: మాదకద్రవ్యాలు వాడబోమని జూనియర్ కాలేజీలో విద్యార్థులతో ఎస్సై గణేష్‌కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ వాడకం, సైబర్ నేరాలు, మహిళలపై అఘాయిత్యాలపై అవగాహన కల్పించారు.

మాట నిలుపుకొన్న మంత్రి నారా లోకేశ్

● డీఎస్సీ నగర టాపర్లకు కొనకళ్ల నారాయణ అభినందన


డీఎస్సీ నగర టాపర్లను అభినందిస్తున్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని మంత్రి నారా లోకేశ్ నిలుపుకొన్నారని, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చారని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. క్యాంప్ కార్యాలయంలో బుధవారం కొనకళ్లను డీఎస్సీ నగర టాపర్స్ కేవీడీ దుర్గాభవాని, నాగసాయి, వైదేహి, శ్రీవల్లి, పూజిత, ఉమాదేవి, రాజశేఖర్, శివనాగదుర్గారావు, రాజమోహనరెడ్డి కలిశారు. టాపర్స్‌ను ఆయన అభినందించారు. కొనకళ్ల బుల్లయ్య, ఆర్టీసీ డిపో మేనేజరు పెద్దిరాజులు పాల్గొన్నారు.

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

● సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య సూచించారు. వైజేఆర్ డీఎంఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలపై ఆయన మాట్లాడారు. ప్రిన్సిపాల్ రవికుమార్, న్యాయవాది ముసలయ్య, సైకాలజిస్టు సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏఎస్‌ఐ వర్మ, వైస్ ప్రిన్సిపాల్ నాగజ్యోతి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి


మాట్లాడుతున్న కొల్లు నీలిమ

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ పిలుపునిచ్చారు. బుధవారం గరుడ సేవా సమితి ఆధ్వర్యంలో వేడుక ఫంక్షన్ హాలులో నిర్వహించిన స్నేహితుల సమ్మేళనంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సామా కుమారి, చిట్టికుమారి పాల్గొన్నారు.

ఒకటో తరగతి అడ్మిషన్లకు మళ్లీ నోటిఫికేషన్

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలల్లో ఈ విద్యాసంవత్సరంలో ఒకటో తరగతిలో చేరేందుకు పేద బలహీన వర్గాల విద్యార్థులకు మరో అవకాశం కల్పించినట్టు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఆర్.కుముదిని సింగ్ తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తున్నామని, ఈనెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. 25న లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. దరఖాస్తులను వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.


అవనిగడ్డ ప్రధాన సెంటర్‌లో నిలిచిన నీరు, చల్లపల్లి మండలం లంకతోటలో, పెదకళ్లేపల్లిలో చెరువులా మారిన పంట పొలాలు, నడకుదురు కరకట్ట దిగువన పసుపుతోట, నీట మునిగిన నాగాయలంక బస్టాండ్

కుండపోత వర్షం

● వేలాది ఎకరాల్లో నీట మునిగిన పంట పొలాలు
● స్తంభించిన జనజీవనం ● నిలిచిన విద్యుత్ సరఫరా


మాజేరు వంతెన వద్ద భారీగా చేరిన గుర్రపుడెక్క


శ్రీకాకుళం మల్లికార్జునస్వామి దేవాలయంలోకి చేరిన వర్షపు నీరు


అవనిగడ్డ మండలం రామకోటిపురంలో..


పాతమాజేరు, చినకళ్లేపల్లిలో నీట మునిగిన పొలాలు..

అవనిగడ్డ/అవనిగడ్డ రూరల్/కోడూరు/నాగాయలంక/చల్లపల్లి/మోపిదేవి/ఘంటసాల, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): అవనిగడ్డలో మంగళవారం రాత్రి 137.2 మిల్లీమీటర్ల భారీ వర్షం కురిసింది. జనజీవనం స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. రెండో వార్డు ఎస్టీ కాలనీలో ఇళ్లల్లోకి వర్షపు నీరు రావటంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. మంగళవారం రాత్రి 9 గంటల సమయానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉదయం 8 గంటల వరకు పునరుద్ధరణ కాలేదు. డ్రెయిన్లన్నీ ఉగ్గబెట్టడంతో అశ్వారావుపాలెం, రామచంద్రపురం, వేకనూరు, బందలాయిచెరువు, తుంగలవారిపాలెం, మోదుమూడి ప్రాంతాల్లో ఇటీవల నాట్లు వేసిన వరి పొలాలు నీటమునిగిపోయాయి. వాటిని దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, అశ్వారావుపాలెం సాగునీటి సంఘం అధ్యక్షుడు దాసినేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రేపల్లె వెంకటేశ్వరరావు పరిశీలించారు. అశ్వారావుపాలెంలో 1వ నెంబర్ పంట కాలువపై వంతెన శ్లాబు కూలిపోవటంతో డీఈ రమేష్‌తో కలిసి వంతెనను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు. రైతులతో కలసి మోదుమూడి, అశ్వారావుపాలెం, అవనిగడ్డ ప్రాంతాల్లోని ముంపు పొలాలను డీసీ ఉపాధ్యక్షుడు బచ్చు రఘునాథ్‌పరిశీలించారు. పులిగడ్డ ఆక్విడెక్ట్ సర్‌ప్లస్ చానల్ ద్వారా సముద్రంలోకి వరద నీటిని విడుదల చేస్తున్నారు.

నాగాయలంక మండలంలో..

మండలంలో 143.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. వరి నాటిన చేలు నీటమునిగి సముద్రాలను తలపిస్తున్నాయి. కాలువల కింద 19 వేల ఎకరాల్లో వరి సాగును చేస్తున్నారు. కాలువ చివరి భూములు కావడంతో వారం నుంచే రైతులు వరి నాట్లను వేస్తున్నారు. పెదపాలెం, ఏటిమొగ, టి.కొత్తపాలెం, భావదేవరపల్లి, చోడవరం, నంగేగడ్డ, నాచుగుంట, తలగడదీవి గ్రామాల్లో ఇప్పటికే 4 వేలు ఎకరాల్లోనే నాట్లు వేశారు. అవీ ముంపు బారిన పడ్డాయి.

కోడూరు మండలంలో..

వరి పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. మురుగు బయటకు పోయేందుకు ఉపయోగపడే రత్నకోడు, లింగన్నకోడు డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తున్నాయి. లింగారెడ్డి, వి.కొత్తపాలెం, జయపురం, నక్కవానిదారి, చినగూడుమోటు, దింటిమెరక, మాచవరం, నరసింహాపురం గ్రామాల్లో వరినాట్లు నీటమునిగాయి. రత్నకోడులో నీటి ప్రవాహానికి అడ్డంగా చేపలు, రొయ్యల కోసం వేసిన వలకట్లు తొలగించకపోవడం కారణంగానే ఈ పరిస్థితి ఎదురైందని రైతులు వాపోతున్నారు. రత్నకోడు మేజర్ డ్రెయిన్‌లో జరుగువానిపాలెం నుంచి సంగమేశ్వరం అవుట్‌ఫాల్ స్లూయిస్ గేట్ల వరకు ఉన్న వలకట్లను తొలగింపు చర్యలు చేపట్టినట్లు డ్రెయినేజీ డీఈఈ బాబూ నాయక్ తెలిపారు. జరుగువానిపాలెం గ్రామం వద్ద వలకట్లు తొలగింపు పనులను స్థానిక పార్టీ నేతలతో కలసి పరిశీలించారు. పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డ్రైనేజీ ఏఈ అబ్దుల్ కరీమ్, మర్రే గంగయ్య పాల్గొన్నారు.

చల్లపల్లి మండలంలో..

వక్కలగడ్డ, మేకావారిపాలెం, లంకతోటరోడ్డు, పాగోలు, మంగళాపురం, పాతమాజేరు, చింతలమడ, చల్లపల్లి గ్రామాల్లో పంటచేలు నీట మునిగాయి. మేకావారిపాలెం, పాగోలు ప్రాంతాల్లో మురుగుకాల్వలు, చేలు ఒక్కటిగా మారాయి. లంకతోట రోడ్డులో పొలం చెరువును తలపించేలా మారగా, చిల్లలవాగులో కలిసేచోట తూముల వద్ద పూడికతీయటంతో నీటిసరఫరా వేగంగా జరుగుతోంది. చింతలమడలో పొలాలు పూర్తిగా నీట మునిగాయి. నడకుదురు కృష్ణా కరకట్ట దిగువన మెట్ట పొలాలు కూడా ముంపు బారిన పడ్డాయి. నడకుదురు, రాముడుపాలెం ప్రాంతాల్లో పసుపు చేలల్లో భారీగా నీరుచేరింది. వర్షపునీరు కృష్ణానదిలో కలిసే అవకాశం గతంలో ఉండగా, నాదెళ్లవారిపాలెం శ్మశానవాటిక వద్ద పూడ్చివేయటంతో నీరు చేలల్లోనే నిలిచిపోయింది. రెండు రోజులు చేలల్లో నీరు నిలిచి ఉంటే పసుపు పంట పాడవుతుందని రైతులు చెబుతున్నారు. మాజేరు లింగన్నకోడు వంతెన వద్దకు భారీగా గుర్రపుడెక్క చేరుకోవటంతో వంతెన పటిష్టతపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వంతెన వద్ద పేరుకున్న గుర్రపుడెక్కను వెంటనే తొలగించి నీటమునిగిన పంట పొలాలను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. చినకళ్లేపల్లి, వక్కలగడ్డ, మంగళాపురం, భోగిరెడ్డిపల్లి, మాజేరు ప్రాంతాల్లో నీటమునిగిన పంటపొలాలను పరిశీలించినట్లు తెలిపారు. హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రామారావు, వేమూరి రత్నగిరిరావు, అడ్డాడ ప్రసాద్‌బాబు పాల్గొన్నారు. చల్లపల్లి మండలంలో 706 హెక్టార్లలో వరిపంట నీటముంపునకు గురైనట్లు ప్రాథమికంగా అంచనావేసి నివేదికను ఉన్నతాధికారులకు అందించినట్లు ఏవో కె.మురళీకృష్ణ తెలిపారు. ముంపు ప్రభావిత గ్రామాల్లో ఏవో పర్యటించారు. రైతుల సమస్యలు తెలుసుకున్నారు. పొలాలను పరిశీలించారు.

మోపిదేవి మండలంలో..

మండలంలో 108మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావటంతో వందల ఎకరాల్లో వరి పంటలు నీటమునిగాయి. పెదకళ్లేపల్లి, వెంకటాపురం, కొక్కిలిగడ్డ, కె.కొత్తపాలెం, పెదప్రోలు గ్రామాల్లో వరినాట్లు, వెదసాగు చేపట్టిన పొలాలు మోకాళ్ల లోతు నీరు నిలిచాయి. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండటంతో వరి పంట ఏటా నీటి ముంపునకు గురై ఆర్థికంగా తీవ్ర నష్టాల పాలవుతున్నట్లు రైతులు తెలిపారు. పెదప్రోలు పంచాయతీ పరిధిలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా డ్రెయిన్ పూడుకుపోవటంతో ఐదేళ్లుగా వందలాది ఎకరాలు నీటముంపునకు గురవుతున్నట్లు డొకిపర్తి బాలకోటేశ్వరరావు, కేశాని సురేష్, అత్తులూరి రమేష్, కత్తుల చినవెంకటేశ్వరరావు తెలిపారు. పూడికతీత చేపట్టాలని కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఎవరు పట్టించుకోవటం లేదన్నారు. మోపిదేవిలో కాలనీల్లో వర్షపు నీరు నిలిచి ప్రజల జీవనానికి ఇబ్బందిగా మారింది.

ఘంటసాల మండలంలో..

పంట పొలాలు జలమయం అయ్యాయి. డ్రెయిన్లు పొంగి పొర్లుతున్నాయి. మండలంలో 14,576 హెక్టార్లలో వరి నాట్లు పూర్తయ్యాయని ఇన్‌చార్జ్ ఏవో లక్ష్మీ రామ్మోహనరావు తెలిపారు. డ్రెయిన్లన్నీ ఉధృతంగా ప్రవహించడంతో చిలకలపూడి, చినకళ్లేపల్లి, పాపవినాశనం గ్రామాల్లోని పంట పొలాలు నీటమునిగాయి. శ్రీకాకుళంలో ఏకరాతి ప్రసన్న మల్లికార్జునరావుస్వామి దేవాలయం జలదిగ్బంధనంలో ఉంది. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గర్భాలయంలోకి భారీగా నీరు చేరింది. దీంతో స్వామికి ధూపదీప నైవేద్యాలకు అంతరాయం ఏర్పడింది.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్లు మచిలీపట్నం టౌన్ కాపురస్తురాలు మొహమ్మద్ అలీ గారి భార్య అయిన గోహరాజన్ గారు మరియు గూడూరు మండలం, గూడూరు గ్రామ కాపురస్తురాలు అల్లాభక్షు గారి భార్య అయిన షేక్ నజీన్ గార్ల సంజాయిషీ మేర ఇచ్చు ప్రకటన ఏమనగా... నా క్లయింట్లు యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని మచిలీపట్నం టౌన్, గొడుగుపేట, డోర్ నెం. 7-382 లో కాపురస్తులు అయిన మామిడి మధుసూదనరావు గారి కుమారుడు జయరామ్ గారి వద్ద నుండి కొనుగోలు చేయు నిమిత్తమై ఒప్పందము కుదుర్చుకొని యున్నారు. సదరాస్తి జయరామ్ గారి తండ్రి గారైన మధుసూధనరావు గార్కి వారి తండ్రి గారైన మామిడి రామారావు గారు ది.12-09-1977న వ్రాసిన వీలునామాలో తెలిపిన విధముగా రామారావు గార్కి 3వ కుమారుడైన మధుసూధనరావు గార్కి C-షెడ్యూలు ఆస్తిని వాటాగా సంక్రమింప చేసియున్నారు. దర్మిలా సదరు ఆస్తిని మధుసూదనరావు గారు తన సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవించుచూ తన ఏకైక కుమారుడైన మామిడి జయరామ్ గార్కి రిజిస్టర్డ్ దస్తావేజు నెం. 5987/2021గా ది. 24-08-2021న దఖలు పర్చి యున్నారు. కావున అట్టి ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన ఎగ్రిమెంట్లు గానీ వారసత్వపు హక్కులు గానీ, మరియే యితర లావా దేవీలు గానీ వున్న యెడల 10రోజుల లోపు వ్రాత పూర్వకంగా తెలియజేయగలరు. అట్లు రాని యెడల సదరాస్తి ఏవిధమైన వివాదం లేని ఆస్తిగా పరిగణించి నా క్లయింట్లు క్రయ రిజిస్ట్రేషన్ పొందగలరు. దర్మిలా వచ్చు అభ్యంతరాలు చెల్ల నేరవు మరియు నా క్లయింట్లను బైండు చేయజాలవు అని ఇందు మూలంగా తెలియజేయటమైనది.
దఖలుపర్చిన C-షెడ్యూలు దాఖలా ఆస్తి: కృష్ణా జిల్లా, మచిలీపట్నం స.రి.వారి యిలాకా మచిలీపట్నంటౌన్, గొడుగుపేట, మున్సిపల్ వార్డు 7లో గల డోర్ నెం. 7/382కు చెందిన MT & RCC రూఫ్ గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్స్ గల మేడ భవంతి ఇంటికి హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: భావరాజు కామరాజు గారి స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: మాజేటి మహాలక్ష్మి మరియు మాజేటి రమేష్ గార్ల ఇల్లు, స్థలం.
మచిలీపట్నం V.J.M. లోహియా, అడ్వకేట్
ది.13.08.2025 సెల్. 8919130246

ప్రమాదకరంగా చింతలమడ, లంకతోట రహదారులు


చింతలమడ అప్రోచ్ రోడ్డు మీదుగా ప్రవహిస్తున్న నీటిలో నడుస్తున్న స్థానికులు

చల్లపల్లి: లక్ష్మీపురం శివారు చింతలమడ, పాగోలు శివారు లంకతోట వెళ్లే రహదారులపై ప్రయాణం స్థానికులకు ప్రమాద కరంగా మారిం ది. అప్రోచ్‌మీదుగా నీరు ప్రవహిస్తుండటంతో గ్రామస్థులు నీటిలోనే ప్రయా ణం చేస్తున్నారు.

మర్రిపాలెం, నంగేగడ్డలో సింహాద్రి రమేశ్ పర్యటన

నాగాయలంక: మండలంలో ముంపు బారిన పడిన వరి పొలాల నుంచి నీరును తొలగించాలని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అధికారులను కోరారు. బుధవారం వైసీపీ శ్రేణులతో కలసి ఆయన మర్రిపాలెం, నంగేగడ్డ గ్రామాల్లో ముంపు బారిన పొలాలను పరిశీలించి మాట్లాడారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని పంటను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు నేత బీసాబత్తిన ప్రసాద్ పాల్గొన్నారు.

నీటిని బయటకు మళ్లించాలి

ఘంటసాల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పొలాల్లో నీటిని బయటికి మళ్లించాలని రైతులకు కేవీకే ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.సుధారాణి సూచించారు. వర్షాలు రెండు రోజులున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్నందున తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. పిలకల దశలో ఉన్న వరి పంట మునిగితే నీరు బయటకు తీసిన తర్వాత ఎకరానికి 20 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్‌ను అదనంగా వేయాలని సూచించారు.

మోపిదేవి: నీటి ముంపునకు గురైన కొక్కిలిగడ్డ, కె.కొత్తపాలెం గ్రామాల్లోని పొలాలను రైతులతో కలిసి ఏవో హెబ్సిబా రాణి పరిశీలించారు. కొక్కిలిగడ్డ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు చందనరంగారావు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల్లో నష్ట నివారణ చర్యలు పాటించండి

అవనిగడ్డ: అధిక వర్షాల కారణంగా ఉద్యానవన పంటలు తీవ్రంగా నష్టపోకుండా రైతులు నష్ట నివారణ చర్యలు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మంజువాణి తెలిపారు. నియోజకవర్గంలో పసుపు పంట ప్రస్తుతం తల్లిదుంప దశ నుంచి ఉటక పిలక ఏర్పడే దశలో ఉందని, ముందుగా మురుగునీటిని బయటికి పంపించి, వర్షం తగ్గిన వెంటనే పొటాషియం నైట్రేట్ 0.5 శాతంను వారం రోజుల్లో రెండు సార్లు పిచికారీ చేయాలని సూచించారు. సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని దీంతోపాటు పిచికారీ చేయాలన్నారు. నేల ఆరాక పైపాటుగా 50 కిలోల యూరియా, 40 కిలోల ఎంవోపీ, 250 కేజీల వేప పిండిని వేసి కాప్రాక్సిన్ క్లోరైడ్ ద్రావణాన్ని మొక్కల మొదళ్లలో పోయాలని సూచించారు. నియోజకవర్గంలో కంద పంట కూడా పిలక దశలో ఉందని, పొలంలోని నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉంటే దుంప కుళ్లిపోయే ప్రమాదం ఉందని, రైతులు వెంటనే మురుగునీరు బయటకు వెళ్లేలా చూడాలన్నారు.

అన్నదాత సుఖీభవ నగదు జమకాని రైతులు దరఖాస్తు చేసుకోండి

మోపిదేవి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): అర్హత ఉండి పీఎం కిసాన్, అన్నదాన సుఖీభవ పథకాల ద్వారా నగదు జమ కానీ రైతులందరూ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో అర్జీలు సమర్పించాలని అవనిగడ్డ ఏడీఏ జయప్రద సూచించారు. మోపిదేవి పంచాయతీ శివారు రావివారిపాలెం, మోపిదేవి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో భాగంగా పసుపు, వరి పంటలకు ప్రతీ రైతు బీమా చేయించుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు యూరియా, డీఏపీ కొరతో ఉండటంతో నానో యూరియా, నానో డీఏపీ వాడుకోవాలని సూచించారు.

మాజేరు సొసైటీ చైర్మన్‌గా బాలనాగేశ్వరరావు

చల్లపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మాజేరు సొసైటీ చైర్మన్‌గా రైతులకు మెరుగైన సేవలందిస్తానని చైర్మన్ తిరుమలశెట్టి బాలనాగేశ్వరరావు అన్నారు. బుధవారం మాజేరు సొసైటీలో సభ్యులు తిరుమలశెట్టి నాగరాజశేఖర్, యార్లగడ్డ శ్రీరామచంద్రమూర్తితో కలిసి ఆయన బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకంతో సొసైటీ చైర్మన్‌గా నియమించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కూటమి నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సేవచేయడమే లక్ష్యంగా అందరినీ కలుపుకొని పారదర్శకంగా పాలన సాగిస్తూ సేవలు అందిస్తానని చెప్పారు. సొసైటీ సీఈవో ఎస్ఎస్.చక్రపాణి పాల్గొన్నారు.

అవనిగడ్డను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

● మంత్రులకు జనసేన నాయకుల వినతి

అవనిగడ్డ, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): తరచూ ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే అవనిగడ్డ నియోజకవర్గాన్ని ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఆ పార్టీ నేతలు బుధవారం పలువురు మంత్రులను కలిశారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, నారాయణ, అనగాని సత్యప్రసాద్ తదితరులను కలసిన రెవెన్యూ డివిజన్ ఆవశ్యకతను వారికి వివరించారు. వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మత్స్యకార నేత లంకే యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ విమర్శలు

● జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్

పెడన రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): వైసీపీ 11 సీట్లకే పరిమితం కావడంతో ఆ పార్టీ నాయకుల్లో నిరాశ ఉందని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్ అన్నారు. టీడీపీ మండల కమిటీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంటే ఓర్వలేక ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌ను వైసీపీ నాయకులు దూషించటం తగదన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు శలపాటి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యమిస్తోందన్నారు. కౌతరం లాకుల వద్దకు వెళ్లి అధికారులతో మాట్లాడి సాగునీటిని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ విడుదల చేయించారని ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ అన్నారు.

గణేశ్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

మచిలీపట్నం క్రైమ్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరిపే ఉత్సవ కమిటీలు మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్పీ ఆర్.గంగాధరరావు సూచించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. డీజే బాక్సులు వినియోగించొద్దని సూచించారు.

ఘనంగా తిరంగా ర్యాలీ

బంటుమిల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): బీజేపీ మండల అధ్యక్షుడు జల్లూరి కిరణ్‌గుప్తా ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీని బుధవారం ఘనంగా నిర్వహించారు. మల్లేశ్వరం గోకుల్ మహల్ సెంటర్ నుంచి బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్ మీదుగా బంటుమిల్లి డిగ్రీ కాలేజీ వరకు ర్యాలీగా వెళ్లి తిరిగి వచ్చి లక్ష్మీపురం సెంటర్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరాం, ముడా చైర్మన్ మట్టా ప్రసాద్, పుప్పాల రామాంజనేయులు, పీఎస్సీ రమణ, జనసేన నాయకులు ర్యాలీ సత్యనారాయణ, యిల్లూరి నాగబాబు, మార్కెట్ యార్డు డైరెక్టర్ బండ్రెడ్డి ఆంజనేయులు పాల్గొన్నారు.

సబ్సిడీపై డ్రోన్ పంపిణీ

ఘంటసాల, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం గ్రామానికి చెందిన శ్రీకాకుళేశ్వర సీహెచ్‌సీ గ్రూపు సభ్యులకు 80 శాతం సబ్సిడీపై డ్రోన్‌ను బుధవారం పంపిణీ చేశామని ఇన్‌చార్జి ఏవో లక్ష్మీ రామ్మోహనరావు తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ వెంకటేశ్వరరావు(చిన్నా), ఉపసర్పంచ్ శీలం శ్రీనివాసరావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ అన్వేష్ పాల్గొన్నారు.



విజయవాడ : అలంకార్	మచిలీపట్నం : రేవతి
విజయవాడ : స్వర్ణమల్టీప్లెక్స్	మచిలీపట్నం : సిరికృష్ణ
విజయవాడ : జి3 రాజ్ యువరాజ్	మచిలీపట్నం : వరం PVR INOX
విజయవాడ : ఊర్వశి INOX	గుడివాడ : ABR సినిమాస్
ఎంజిరోడ్ : లైలా INOX	గుడివాడ : మిని భాస్కర్
లబ్బీపేట : పీవీపి సినీపోలీస్	కైకలూరు : జి3 విజయలక్ష్మి
లబ్బీపేట : పివిఆర్‌సినిమాస్	బంటుమిల్లి : శ్రీదుర్గామహల్
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	లక్ష్మీపురం : అంజనాసినీమ్యాక్స్
పటమట : LEPL INOX	మానికొండ : వెంకటేశ్వర
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	గన్నవరం : శాంతి
వన్‌టౌన్ : సాయిరామ్ స్క్రీన్స్	తేలప్రోలు : రామ్‌గోపాల్
భవానీపురం : స్వాతి	హనుమాన్‌జంక్షన్ : కె.ఎస్.టాకీస్
పాయకాపురం : తారాస్క్రీన్స్	నూజివీడు : ద్వారకకాంప్లెక్స్
పాయకాపురం : రవీంద్రసినిమాస్	నూజివీడు : సత్యనారాయణ
గుణదల : రామ్ సినిమాస్	ఆగిరిపల్లి : అనుడీలక్స్
కానూరు : శ్రీవిజయలక్ష్మి	ఇబ్రహీంపట్నం : బాలాజీఐకానియా
పోరంకి : బాలాజీసినివిల్లా	కొండపల్లి : శివకృష్ణ
కంకిపాడు : శ్రీవిజయలక్ష్మి	కంచికచర్ల : పివిఆర్‌సినిప్లెక్స్
ఉయ్యూరు : దీపక్‌మహల్	నందిగామ : విజయ
చల్లపల్లి : సాగర్	జగ్గయ్యపేట : శ్రీఅలంకార్ సినిమాస్
పామర్రు : శివరామ్	మైలవరం : నారాయణ
అవనిగడ్డ : వెంకటేశ్వర	తిరువూరు : వెంకటేశ్వర
కోడూరు : శ్రీలక్ష్మీటాకీస్	విస్సన్నపేట : శ్రీరామ్

BHARATHI ENTERPRISES
thr ANNAPURNA STUDIOS (P) LTD release

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర: 88024 89999
AJB-209467

లీజుకు
» జి.కొండూరు మండలం, కట్టుబడిపాలెం ప్రక్కన, కవులూరి వెళ్లే దారిలో రన్నింగ్‌లో ఉన్న పార్కింగ్ టైల్స్ తయారుచేయుటకు లీజుకు ఇవ్వబడును. సంప్ర: ✆ 98664 93675
AJB-235613

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ. 220/- ప్రతి అదనపు లైనుకు రూ. 45/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం: 99854 11610, గుడివాడ: 99854 09737, చల్లపల్లి: 99854 11331, మైలవరం: 99854 00421, నందిగామ: 99854 11620, నూజివీడు: 99854 02464, తిరువూరు: 99854 09207, ఉయ్యూరు, పామర్రు: 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరాలకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా, సెల్: 99854 11609
మచిలీపట్నం, పెడన: 99854 11610,
చల్లపల్లి: 99854 11331, గుడివాడ: 99854 09737,
ఉయ్యూరు, పామర్రు: 99854 09737